


# విజయభాను





విశాఖపట్నం, మంగళవారం 16-05-2023 VIJAYABHANU DAILY * VISAKHAPATNAM సంపుటి : 47 సంచిక : 204 పేజీలు : 08 వెల : 1 రూపాయి


## సీఎం జగన్‌ను కలిసిన ఏపీ క్షత్రియ ఫెడరేషన్ బృందం



అమరావతి, (విజయభాను న్యూస్) : ఏపీ క్షత్రియ ఫెడరేషన్ సభ్యులు సోమవారం సీఎం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలిశారు. నూతనంగా ఏర్పాటైన జిల్లాకు అల్లూరి సీతారామరాజు పేరును పెట్టడంపై సీఎం జగన్‌కు వారు ధన్యవాదాలు తెలియజేశారు. అంతేకాక క్షత్రియ సామాజిక వర్గానికి సంబంధించి ఏపీ క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌ను ఏర్పాటుచేసి పేద క్షత్రియులను ఆదుకుంటున్నందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు.

ఇప్పటివరకు సేవాసమితి పేరుతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న తాము ఏపీ క్షత్రియ ఫెడరేషన్‌ను ఏర్పాటుచేసి మరింత విస్తృతంగా సేవా కార్యక్రమాలు చేయనున్నట్లు వారు సీఎం జగన్‌కు వివరించారు. ప్రభుత్వం తరపున అవసరమైన సహకారం ఉంటుందని ఈ సందర్భంగా సీఎం జగన్ వారికి హామీ ఇచ్చారు. ఏపీ ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు, ఏపీ క్షత్రియ ఫెడరేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వెంకటపతి రాజు, దాట్ల సత్యనారాయణ రాజు, ఏపీ క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ పాతపాటి శ్రీనివాసరాజు, క్షత్రియ ఫెడరేషన్ వైస్ ఛైర్మన్ టీవీఎస్ ఆంజనేయ రాజు, గాదిరాజు సుబ్బరాజు తదితరులు సీఎం జగన్‌ను కలిసిన వారిలో ఉన్నారు.

## బాబోయ్ ఎండలు మండిపోతున్నాయ్...



- తెలుగు రాష్ట్రాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు
- ఉష్ణోగ్రతలు కూడా రికార్డ్ స్థాయిలో
- మరో నాలుగైదు రోజులు తప్పదట

***తెలుగు రాష్ట్రాల్లో ఎండలు మండిపోతున్నాయి. భానుడి భగభగలతో తెలంగాణ, ఏపీలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి.***

హైదరాబాద్, (విజయభాను న్యూస్) : తెలుగు రాష్ట్రాల్లో రోజురోజుకీ ఎండలు మండిపోతున్నాయి. వడగాలుల తీవ్రత కూడా అధికమైంది. భానుడి ప్రతాపంతో ఏపీలోని కోస్తాంధ్ర, రాయలసీమ ప్రాంతాలు నిప్పుల కొలిమిలా మారాయి. సాధారణం కంటే 4-6 డిగ్రీల మేర అధికంగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నట్లు అమరావతిలోని వాతావరణ కేంద్రం వెల్లడించింది. అన్ని చోట్లా పగటి ఉష్ణోగ్రతల తీవ్రత 40 డిగ్రీలకు పైగానే నమోదు అవుతుందని తెలిపింది. వాయవ్య భారత్ నుంచి వీస్తున్న వేడిగాలుల కారణంగా రాష్ట్రంలో ఉష్ణోగ్రతల తీవ్రత పెరిగినట్లు భారత వాతావరణ విభాగం వివరించింది. ప్రస్తుతం గరిష్ఠ ఉష్ణోగ్రత దాదాపుగా 46 డిగ్రీలు దాటిపోయింది. ప్రకాశం జిల్లా తర్లుపాడులో అత్యధికంగా 46.05 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది.కృష్ణా జిల్లాలో 45.98 డిగ్రీలు, ప్రకాశం జిల్లా మద్దిపాడులో 45.96 డిగ్రీలు, గుంటూరు జిల్లా పొన్నూరులో 45.84 డిగ్రీలు, పల్నాడు జిల్లా నరసరావుపేటలో 45.79, ఏలూరు జిల్లా ఆగిరిపల్లిలో 45.7 డిగ్రీలు, రాజమహేంద్రవరంలో 45.46, తూర్పుగోదావరి జిల్లాలో 45.3 డిగ్రీలు, బాపట్లలో 45.16, కాకినాడలో 45.12, గుంటూరులో 45.07, కోనసీమలో 45.01, కురిచేడులో 45, నంద్యాలలో 44.91, విజయనగరంలో 44.79, దుగ్గిరాలలో 44.76 ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నంలో 44.52, తిరుపతిలో 44.31, విజయవాడలో 44.21, నెల్లూరులో 44.18, మంగళగిరిలో 44.15 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

**అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లొద్దు..**

ఉత్తర తెలంగాణ జిల్లాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు సుమారు 42 నుంచి 44 డిగ్రీల వరకు నమోదయ్యే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ఓ ప్రకటనలో వెల్లడించింది.

మంగళవారం నుంచి హైదరాబాద్ చుట్టుపక్కల జిల్లాల్లో పగటి ఉష్ణోగ్రతలు 38 నుంచి 41 డిగ్రీల వరకు నమోదయ్యే అవకాశం ఉందని తెలిపింది. అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లొద్దని వాతావరణ శాఖ హెచ్చరించింది. రాగల 3 రోజులు రాష్ట్రంలో పొడి వాతావరణం ఏర్పడే అవకాశం ఉందని పేర్కొంది. దిగువ స్థాయిలోని గాలులు వాయవ్య దిశ నుంచి తెలంగాణ వైపుకు వీస్తున్నాయని వాతావరణ శాఖ అధికారులు వివరించారు.

## ఆర్-5 జోన్‌పై పిటిషన్లు.. సీజేఐకి రిఫర్ చేసిన సుప్రీం ధర్మాసనం

దిల్లీ: రాజధాని అమరావతి పరిధిలోని ఆర్-5 జోన్ వ్యవహారంపై రైతులు వేసిన పిటిషన్లను సుప్రీంకోర్టు ధర్మాసనం సీజేఐకి రిఫర్ చేసింది. ఈ మేరకు జస్టిస్ అభయ్ ఎస్.ఓకా, జస్టిస్ రాజేశ్ బిందాల్ బెంచ్ నిర్ణయం తీసుకుంది. అమరావతిపై పిటిషన్ల విచారణను మరో బెంచ్ చూస్తోందని.. అలాంటప్పుడు తాము విచారించడం సరికాదని అభిప్రాయపడింది. అమరావతి ప్రధాన కేసుతో పాటు ఆర్-5 జోన్ కేసునూ కలిపి విచారించడమే సబబని ధర్మాసనం అభిప్రాయపడింది. శుక్రవారంలోపు ఈ పిటిషన్లపై విచారణకు సంబంధిత ధర్మాసనం ముందు లిస్ట్ చేసేందుకు అనుగుణంగా సీజేఐ నుంచి తగిన సూచనలు తీసుకోవాలని రిజిస్ట్రీని ఆదేశించింది. రెండు పిటిషన్లనూ ఒకే ధర్మాసనం విచారించాల్సి ఉన్నందున.. ఆ మేరకు వ్యవహరించాలని జస్టిస్ అభయ్ ఎస్.ఓకా సూచించారు.

## కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డికి మరోసారి సీబీఐ నోటీసులు



హైదరాబాద్, (విజయభాను న్యూస్) : మాజీ మంత్రి వివేకా హత్య కేసులో కడప ఎంపీ అవినాష్‌రెడ్డికి సీబీఐ మరోసారి నోటీసులు జారీ చేసింది. మంగళవారం 11 గంటలకు హైదరాబాద్‌లోని సీబీఐ కార్యాలయానికి విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొంది. ఈ మేరకు వాట్సాప్ ద్వారా సీబీఐ అధికారులు నోటీసులు అందజేశారు.

ప్రస్తుతం హైదరాబాద్‌లో ఉన్న అవినాష్‌రెడ్డి.. ఇవాళ సాయంత్రం పులివెందులకు వెళ్లే అవకాశం ఉన్నప్ప టికీ.. ఎలాగైనా మంగళవారం విచారణకు హాజరుకావాలని సీబీఐ స్పష్టం చేసింది. ఈ కేసులో అవినాష్‌రెడ్డిని ఇప్పటికే విచారించిన సీబీఐ.. దాదాపు 15 రోజుల తర్వాత మళ్లీ నోటీసులు జారీ చేయడం ఉత్కంఠ రేపుతోంది. అవినాష్ నుంచి మరిన్ని వివరాలు రాబట్టేందుకే నోటీసులు

తరువాయి 2లో..

## హైదరాబాద్-విజయవాడ మార్గంలో 20 నిమిషాలకో ఎలక్ట్రిక్ ఏసీ బస్సు




హైదరాబాద్, (విజయభాను న్యూస్) : పర్యావరణ హితమైన ఎలక్ట్రిక్ ఏసీ బస్సులు ప్రయాణికులకు అందుబాటులోకి రానున్నాయి. హైదరాబాద్- విజయవాడ మార్గంలో 50 ఎలక్ట్రిక్ ఏసీ బస్సులను నడపాలని టీఎస్ఆర్టీసీ నిర్ణయించింది. వాటిలో 10 బస్సులను మంగళవారం నుంచి

తరువాయి 2లో..


# 46,445 మంది రైతులకు ఆక్వా విద్యుత్ సబ్సిడీ

- విజయవాడలో 6 వ ఆక్వాసాధికారిత కమిటీ సమావేశం
- ఆక్వా ఉత్పత్తుల ధరలు, ఫిష్‌ఆంధ్రా యూనిట్లపై సమీక్ష



విజయవాడ, (విజయభాను న్యూస్) : రాష్ట్ర వ్యాప్తంగా శాస్త్రీయంగా నిర్వహించిన ఈ ఫిష్ సర్వే వల్ల లక్షలాది మంది అర్హులైన చిన్న ఆక్వారైతులకు ప్రభుత్వ సబ్సిడీ చేరువ అయ్యిందని ఆక్వా సాధికారిత కమిటీ సభ్యులు, మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, బొత్స సత్యనారాయణ, సీదిరి అప్పలరాజు తెలిపారు. విజయవాడలోని మంత్రి పెద్దిరెడ్డి క్యాంప్ కార్యాలయంలో సోమవారం 6వ ఆక్వా సాధికారిత కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మంత్రులు మాట్లాడుతూ ఆక్వా జోన్ పరిధిలో పది ఎకరాలలోపు సాగు చేస్తున్న ప్రతి ఆక్వా రైతుకు ప్రభుత్వం నుంచి విద్యుత్ సబ్సిడీ అందిస్తున్నామని తెలిపారు. దీనిలో భాగంగా ఈ ఫిష్ సర్వే ద్వారా అర్హులైన ఆక్వా రైతులను గుర్తించడం జరిగిందని అన్నారు. సర్వే తరువాత రాష్ట్రంలో 46,445 మంది రైతులను అర్హులుగా నిర్ధారించడం జరిగిందని, దాదాపు 3,27,575 ఎకరాలకు, విద్యుత్ సబ్సిడీగా ఏటా రూ.672.61 కోట్లు అందిస్తున్నామని తెలిపారు. ఈ ఫిష్ సర్వేకు ముందు ఆక్వాజోన్ పరిధిలో పది ఎకరాల లోపు ఆక్వా సాగు చేస్తున్న విస్తీర్ణం కేవలం 1.90 లక్షల ఎకరాలకు మాత్రమే సబ్సిడీ అందితే, సర్వే తరువాత 3.27 లక్షల ఎకరాలకు సబ్సిడీ లబ్ధి చేకూరుతోందని తెలిపారు. ఎక్కువ మంది అర్హులైన చిన్న రైతులు ఆక్వాజోన్ పరిధిలో ఈ పరిమితుల్లోకి రావడం వల్ల వారికి మేలు జరుగుతోందని తెలిపారు. రాష్ట్రంలో ఆక్వా రంగాన్ని బలోపేతం చేసేందుకు సీఎం వైఎస్ జగన్ అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. దీనిలో భాగంగానే రాష్ట్రంలో ఆక్వా రైతులకు అండగా నిలిచేందుకు,

తరువాయి 2లో..



## పట్టాలు తప్పిన డబుల్ డెక్కర్ రైలు

కుప్పం పట్టణం: చిత్తూరు జిల్లాలో పెను ప్రమాదం తప్పింది. చిత్తూరు జిల్లా గుడిపల్లి మండలం బిసానత్తం రైల్వేస్టేషన్ సమీపంలో డబుల్‌డెక్కర్ రైలు పట్టాలు తప్పింది. చెన్నై నుంచి బెంగళూరుకు బయలుదేరిన ఈ రైలు.. కర్ణాటక సరిహద్దులోని బిసానత్తం వద్ద పట్టాలు తప్పడంతో వెంటనే లోకో పైలట్ అప్రమత్తమయ్యారు. పరిస్థితిని గమనించి రైలును నిలిపేయడంతో ఎలాంటి ప్రమాదం చోటు చేసుకోలేదు. ప్రస్తుతం ఈ రైలును క్రమబద్ధీకరించేందుకు రైల్వే అధికారులు చర్యలు చేపట్టారు. డబుల్ డెక్కర్ రైలు పట్టాలు తప్పడంతో చెన్నై-బెంగళూరు మార్గంలో పలు రైళ్ల రాకపోకలు నిలిచిపోయాయి. బృందావన్ ఎక్స్‌ప్రెస్‌ను కుప్పం స్టేషన్ సమీపంలో.. బెంగళూరు కంటోన్మెంట్ స్పెషల్ రైలును తమిళనాడులోని జోలారుపేట జంక్షన్‌లో నిలపేశారు. రైళ్లు నిలిచిపోవడంతో ప్రయాణికులు ఇబ్బందిపడ్డారు.




# ప్రెస్ అక్రిడేషన్ల జీవో 38తో స్థానిక పత్రికలకు అన్యాయం

**జీవో సవరించిఅక్రిడేషన్లు జారీ చేయాలి.**

**స్పందన కార్యక్రమంలో లోకల్ న్యూస్ పేపర్స్ అసోసియేషన్ (ఎల్ఎంఏ)వినతి**



విశాఖపట్నం **(విజయభాను న్యూస్) :** రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ప్రెస్ అక్రిడేషన్ల జీవో 38ను సవరించాలని కోరుతూ నగరంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయం స్పందన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కు సోమవారం లోకల్ న్యూస్ పేపర్స్ అసోసియేషన్(ఎల్ఎన్ఎ) ప్రతినిధుల బృందం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ జీవో వల్ల అనేకమంది జర్నలిస్టులు ప్రెస్ అక్రిడేషన్లు కోల్పోతున్నారని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కరించాలని కోరారు. కొత్త జీవోలో ఇన్కమ్ టాక్స్ రిటర్న్స్ జతచేయాలనే నిబంధనను తొలగించాలన్నారు .గతంలో మాదిరిగానే ఎంప్యానల్ మెంట్ కలిగిన, ఎంప్యానల్ మెంట్ లేని స్థానిక దినపత్రికలన్నింటికీ ప్రచురణ కేంద్రం కలిగిన జిల్లాలోని నియోజకవర్గాలతో పాటు ఇతర జిల్లాల్లోనూ ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన ప్రెస్ అక్రిడేషన్లు జారీ చేయాలని కోరారు .ప్రెస్ అక్రిడేషన్ల, బస్సు పాసుల కాలపరిమితి ఏప్రిల్ 30తో ముగిసిందని మరో 45రోజుల పాటు వాటిని పొడిగించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. 4పేజీలు కలిగిన దినపత్రికలకు అక్రిడేషన్లు పెంచాలని, టాబ్లాయిడ్ సైజు కలిగిన పిరియాడికల్స్ కు జారీ చేయాలని కోరారు. వ1000నుండి 2000 లోపు సర్కులేషన్ కలిగిన పిరియాడికల్స్ కు ఒకరితో పాటు అంతకంటే దాటిన వాటికి రెండు చొప్పున జారీ చేయాలని పేర్కొన్నారు.స్థానిక దినపత్రికల్లో వార్తలు రాస్తున్న ఫ్రీలాన్స్ జర్నలిస్టులకు అక్రిడేషన్లు జారీ చేయాలని తెలిపారు. స్థానిక దిన పత్రికలు, పిరియాడికల్స్ కు రాష్ట్ర సమాచార ,పౌర సంబంధాల శాఖ తగినన్ని యాడ్స్ విడుదల చేయాలని కోరారు. దీనిపై స్పందించిన జాయింట్ కలెక్టర్ ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో లోకల్ న్యూస్ పేపర్స్ అసోసియేషన్ అధ్యక్ష ,కార్యదర్శులు పి.సత్యనారాయణ , ధవలేశ్వరపు రవికుమార్ , ఉపాధ్యక్షుడు బి. నారాయణరావు , కోశాధికారి రాజా అబ్బాస్, ప్రతినిధులు యస్. సన్యాస రావు, కె.చక్రవర్తి, బి. ఏ. నాయుడు, ఎం. శ్రీహరి, కె. అప్పలరాజు,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# హాజరు కాని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన జిల్లా కలెక్టర్


శ్రీకాకుళం, : వినతుల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి సారించి, సంతృప్తి కరమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పరిషత్ సమావేశమందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమంలో వివిధ మండలాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్, జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్, జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరీ, ఉప కలెక్టర్ జయదేవి కలసి జిల్లా కలెక్టర్ దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీ కేష్ లాఠకర్ నేటి స్పందనకు హాజరు కానీ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టత్మకంగా చేపడుతున్న కార్యక్రమానికి జిల్లా అధికారులు హాజరుకాకుండా దిగువస్థాయి సిబ్బందికి పంపించడం పై అసంతృప్తి వ్యక్తం చేశారు. సోమవారం ఎటువంటి సమావేశలు ఉన్న విధిగా స్పందన, జగనన్నకు చెబుతా కార్యక్రమానికి హాజరుకావాలన్నారు. హాజరుకాని అధికారులపై క్రమశిక్షణా చర్యలు చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు. పెండింగ్ ఆర్జీలపై శాఖల వారీగా సమీక్షించిన కలెక్టర్ నిర్ణీత గడువులోగా ఆర్జీలపై స్పందించాలని, ఇప్పటివరకు పరిష్కారం కాని వాటిపై దృష్టి సారించాలన్నారు. జగనన్నకు చెబుతా పోర్టల్ లో అందిన 51 వినతుల్లో 37 వినతుల పరిష్కారం సంతృప్తికరంగా లేకపోవడం పై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు.

అనంతరం మాట్లాడుతూ వినతుల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి సారించి, పరిష్కారంలో నాణ్యతా ప్రమాణాలను మెరుగుపరచుకొని పరిష్కరించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.

# చనిపోయిన మృతులకు ఒక్కొక్కరికి లక్ష

క్షతగాత్రులకు పాతికవేల రూపాయలు ఆర్థిక సాయం ప్రకటించిన మల్లాడి





యానం, విజయ భాను : కేంద్ర పాలిత ప్రాంతం యానం నియోజకవర్గం సంబంధించి రోడ్డు ప్రమాదంలో నిరాసులైన మహిళలలా కుటుంబాలకు మల్లాడి పెద్ద సాయంచేశారు.

ప్రమాదవశాత్తు మరణించిన కుటుంబాలకు అండగా ఆసరాగా నిలబడుతూ తన వంతు సహాయంగా మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి లక్ష రూపాయలు చొప్పున, ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు పాతికవేల రూపాయలు చొప్పున మల్లాడి గొప్ప సహాయం చేశారు. ఎవరు ఆర్థిక సహాయం ప్రకటించ కుండానే ఆయన మానవత్వాన్ని చాటుకుంటూ చనిపోయిన కుటుంబాలకు అండగా నిలిచారు. అంతేకాకుండా ఏదైతే అపెక్స్ కంపెనీ ఉందో యాజమాన్యం నుండి, ప్రమాదానికి కారణమైన బస్సు యాజమాన్యంతో సంప్రదించి వారి నుండి కూడా కుటుంబాలకు అండగా ఉండే విధంగా నష్టపరిహారాన్ని ఇప్పించేందుకు చొరవ చూపారు. కంపెనీ మృతులకు ఐదు లక్షల 50 వేల రూపాయలు, క్షతగాత్రులకు రెండు లక్షల రూపాయలను నష్టపరిహారాన్ని ఇప్పించనున్నారు.

# జివిఎంసిలో "స్పందన"కు 83 వినతులు



విశాఖపట్నం, **(విజయభాను న్యూస్) :** జివిఎంసి ప్రధాన కార్యాలయంలో మీటింగ్ హాలు నందు "స్పందన" కార్యక్రమంను నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, కమిషనర్ సి ఎం సాయికాంత్ వర్మ నిర్వహించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ "స్పందన" కార్యక్రమంలో ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులు స్వీకరించగా, వాటిలో రెండవ జోన్ కు 11, మూడవ జోన్ కు 10, నాల్గవ జోన్ కు 6, ఐదవ జోన్ కు 5, ఆరవ జోనుకు 13, ఎనిమిదవ జోన్ కు 4, జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 34 ఫిర్యాదులు, మొత్తం 83 ఫిర్యాదులు వచ్చాయన్నారు. వీటిలో పరిపాలన %ఱ% అక్కౌంట్స్ కు 7, రెవెన్యూ నకు 7, ప్రజారోగ్యానికి 14, టౌన్ ప్లానింగ్ కు 27, ఇంజినీరింగ్ కు 16, హార్టికల్చర్ కు 3, యుసిడికి 9 ఫిర్యాదులు అందగా, వాటిని పరిశీలించి ఆ ఫిర్యాదులను 03 రోజులలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు.

ప్రతివారం జివిఎంసి ప్రధాన కార్యాలయంలో జరుగుతున్న "స్పందన" కార్యక్రమంలో ప్రజల నుండి స్వీకరిస్తున్న వినతులు, సలహాల అంశాలపై ఆయా విభాగాధిపతులు చేపట్టిన చర్యలకు సంబంధించి వివరాలతో కూడిన సమాచారంతో..., తరువాత వారం వచ్చే "స్పందన" కార్యక్రమానికి ముందుగా సమర్పించవలసిన వివరాలుతో ఆయా విభాగాధిపతులు సిద్ధం చేయాలని కమిషనర్ తెలిపారు. ఆయా వివరాలను తరువాత వారంలో సమర్పించడం వలన నిర్ణీత సమయంలో ఎన్ని సమస్యలు పరిష్కారం అవుతున్నదీ, లేనిదీ తెలుసుకోవడానికి వీలుగా ఉంటుందని ఆయన అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్లు డాక్టర్ వై. శ్రీనివాస రావు, డాక్టర్ వి సన్యాసి రావు, ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ వాసుదేవ రెడ్డి, జెడి(అమృత్) విజయ భారతి, ఎఫ్.ఎ & ఎ.ఓ మల్లికాంబ, చీఫ్ సిటీ ప్లానర్ బి సురేష్ కుమార్, సెక్రటరీ పి. నల్లనయ్య, డిడి(హార్టికల్చర్) ఎం. దామోదర రావు, పర్యవేక్షక ఇంజినీర్లు కెవిఎన్ రవి, వినయ్ కుమార్, వేణుగోపాల రావు, కృష్ణారావు, గోవింద రావు, రామ్మోహన్ రావు, డిపిఓ చక్రధర్, డిఇఓ శ్రీనివాస రావు, రీజనల్ ఫైర్ ఆఫీసర్ సి హెచ్ కృపావాసం, డిసిపిలు, ఎసిపిలు, యుసిడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో పందులను నియంత్రించండి

జివిఎంసి కమిషనర్ సి ఎం సాయికాంత్ వర్మ



విశాఖపట్నం, **(విజయభాను న్యూస్) :** నగరంలో పందులను నియంత్రించాలని జివిఎంసి కమిషనర్ సి ఎం సాయికాంత్ వర్మ అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా 8వ జోన్, 95వ వార్డు పరిధిలోని సుజాత నగర్, మహంత్ స్కూలు డౌన్, పాపయ్యరాజు పాలెం తదితర ప్రాంతాలలో విస్తృతంగా పర్యటించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వార్డులో పందులు అధికంగా ఉన్నాయని వాటిని నియంత్రించాలని, పారిశుధ్యం సరిగా జరగడంలేదని, వార్డులో చాలా చోట్ల పిచ్చి మొక్కలు దర్శనం ఇస్తున్నాయని, వాటిని యుద్ధప్రాతిపదికన తొలగించాలని శానిటరీ కార్యదర్శిని ఆదేశించారు. వార్డులో జరుగుతున్న భూగర్భ డ్రైనేజి పనులను పరిశీలించి వాటి పురోగతిని అడిగి తెలుసుకొని, ప్రజలకు ఇబ్బంది లేకుండా భూగర్భ డ్రైనేజీ కొరకు తీసిన గోతులను పనులు పూర్తయిన వెంటనే పూడ్చాలని, అలాగునే భవన నిర్మాణ వ్యర్థాలను చాలా చోట్ల ఉన్నాయని, వాటిని తొలగించాలని జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడును ఆదేశించారు. అనంతరం విశాఖ బీచ్ రోడ్డులోని విశాలాక్షి నగర్ నుండి ఋషికొండ వరకు పారిశుధ్య పనులను పరిశీలించారు. చాలా చోట్ల వ్యర్థాలు అధికంగా కనిపిస్తున్నాయని వాటిని వెంటనే తొలగించాలని జోనల్ కమిషనర్ కనక మహాలక్ష్మిని ఆదేశించారు.



# 46,445 మంది రైతులకు ఆక్వా విద్యుత్ సబ్సిడీ

వారి సమస్యలను తక్షణం పరిశీలించి, పరిష్కరించేందుకు మంత్రులు, అధికారులతో ఏర్పాటు చేసిన సాధికారిత కమిటీ ఇప్పటి వరకు పలుసార్లు సమావేశమై తీసుకున్న నిర్ణయాలు మంచి ఫలితాలను ఇస్తున్నాయన్నారు.

ఆక్వా ఫీడ్, సీడ్ రేట్లను స్థిరీకరించడం, ఆక్వా ఉత్పత్తుల ధరలను పది రోజుల పాటు ఒకేలా కొనసాగేలా చర్యలు తీసుకోవడం, ఈ రేట్లను ఆర్బీకేల్లో ప్రదర్శించడం ద్వారా రైతులు, ప్లాంట్ నిర్వాహకుల్లో అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఎక్కడికక్కడ రైతులు, ప్రాసెసింగ్ యూనిట్లు, సీడ్, ఫీడ్ తయారీదారులతో సమావేశాలు నిర్వహించడం ద్వారా ఆక్వాలో రేట్ల పెరుగుదల, ఆకస్మికంగా ధరల పతనం లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని అన్నారు.

రాష్ట్రంలో ఆక్వా ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయాలను మరింత మెరుగుపరిచేందుకు, స్థానికంగా ఆక్వా వినియోగం పెంచేందుకు ప్రభుత్వం బ్యాంకు రుణాలు, సబ్సిడీలతో మొత్తం 4 వేల ఫిష్ ఆంధ్రా ఆక్వా యూనిట్లను ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తోందని అన్నారు. ఇప్పటికే 1549 యూనిట్లను ఏర్పాటు చేయడం పూర్తయ్యిందని, ఒక్క రాయలసీమ జిల్లాల్లోనే 360 యూనిట్లు ప్రారంభమయ్యాయని తెలిపారు. మొత్తం 2500 యూనిట్లకు సంబంధించి బ్యాంకుల ద్వారా రుణాలు అందించే ప్రక్రియ తుది దశలో ఉందని తెలిపారు. నిరుద్యోగ యువత ఉత్సాహంగా ఫిష్ ఆంధ్రా యూనిట్లను ఏర్పాటు చేసేందుకు ముందకు వస్తున్నారని, అటు ఆక్వా రంగానికి, ఇటు యువత ఉపాధికి బాటలు వేస్తూ ఫిష్ ఆంధ్రా యూనిట్ల ఏర్పాటు జరుగుతోందని తెలిపారు.

ఈ సందర్భంగా అప్సడా చైర్మన్ వడ్డి రఘురాం మాట్లాడుతూ అంతర్జాతీయ మార్కెట్లో ఆక్వా ఉత్పత్తుల ధరలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ రైతులకు, ఎగుమతి దారులకు అవసరమైన సమాచారంను అందిస్తున్నామని తెలిపారు. మధ్య దళారీల ప్రమేయంను పూర్తి స్థాయిలో నియంత్రించడం, రైతులు, ప్రాసెసింగ్ యూనిట్ ల నిర్వాహకులతో ఎప్పటికప్పుడు సమావేశాలను నిర్వహించడం ద్వారా రేట్లు పతనం కాకుండా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.

సీడ్ రేట్లు పెరుగుదలకు సంబంధించి అప్సడాకు సమాచారం ఇచ్చిన తరువాతే, వాటిని శాస్త్రీయంగా పరిశీలించిన తరువాతే నిర్ణయం తీసుకుంటున్నామని, రైతులపై అధిక భారం లేకుండా, అటు సీడ్, ఫీడ్ తయారీ సంస్థలకు ప్రోత్సాహకరంగా ఉండేలా రేట్లను ప్రభుత్వ పరంగా నియంత్రించగలిగామని తెలిపారు. సమావేశంలో పాల్గొన్న స్పెషల్ చీఫ్ సెక్రటరీలు నీరబ్ కుమార్ ప్రసాద్, విజయానంద్, గోపాలకృష్ణ ద్వివేది, మత్స్యశాఖ కమిషనర్ కన్నబాబు, పిసిబి చీఫ్ ఇంజనీర్ శివారెడ్డి పాల్గొన్నారు.

# హైదరాబాద్-విజయవాడ మార్గంలో 20 నిమిషాలకో ఎలక్ట్రిక్ ఏసీ బస్సు

అందుబాటులోకి తీసుకురానుంది. మిగతా బస్సులను విడతలవారీగా ఈ ఏడాది చివరినాటికి అందుబాటులోకి తీసుకొస్తారు. అత్యున్నత నాణ్యత ప్రమాణాలు, హైటెక్ హంగులతో అందుబాటులోకి తీసుకొస్తున్న ఈ కొత్త ఎలక్ట్రిక్ బస్సులకు ఈ-గరుడగా నామకరణం చేసినట్లు టీఎస్ఆర్టీసీ ఎండీ సజ్జనార్ వెల్లడించారు. మంగళవారం మియాపూర్లోని బస్పాయింట్ వద్ద ఈ-గరుడ బస్సులను మంత్రి పువ్వాడ అజయ్కుమార్ ప్రారంభించనున్నారు.

హైదరాబాద్-విజయవాడ మార్గంలో ప్రతి 20 నిమిషాలకో ఎలక్ట్రిక్ ఏసీ బస్సు నడిపేలా ప్రణాళిక రూపొందించినట్లు టీఎస్ఆర్టీసీ వెల్లడించింది. రాబోయే రెండేళ్లలో కొత్తగా 1,860 ఎలక్ట్రిక్ బస్సులను కొనుగోలు చేయనున్నట్లు తెలిపింది. వాటిలో 1,300 బస్సులను హైదరాబాద్ సిటీలో, 550 బస్సులను సుదూర ప్రాంతాలకు నడుపుతామని పేర్కొంది. దీంతోపాటు హైదరాబాద్లో 10 డబుల్ డెక్కర్ బస్సులను ప్రారంభిస్తామని వివరించింది.

ఈ-గరుడ బస్సు పొడవు 12 మీటర్లు. ప్రయాణికులకు మెరుగైన, నాణ్యమైన సేవలను అందించే విధంగా అన్ని సౌకర్యాలు కల్పించారు. 41 సీట్ల సామర్థ్యం గల ఈ బస్సుల్లో ప్రతి సీటు వద్ద మొబైల్ ఛార్జింగ్ సౌకర్యంతో పాటు రీడింగ్ ల్యాంప్లను ఏర్పాటు చేశారు. ప్రయాణికుల భద్రత దృష్ట్యా వెహికిల్ ట్రాకింగ్ సిస్టంతో పాటు ప్రతి సీటు వద్ద పానిక్ బటన్ సదుపాయం కల్పించారు. వాటిని టీఎస్ఆర్టీసీ కంట్రోల్ రూమ్కు అనుసంధానం చేశారు. ప్రతి బస్సులోనూ మూడు సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేశారు. వాటికి ఒక నెల రికార్డింగ్ బ్యాకప్ ఉంటుంది.

బస్సులోని ప్రయాణికులను లెక్కించే ఆటోమెటిక్ ప్యాసింజర్ కౌంటర్ (ఏపీసీ) కెమెరాను ఏర్పాటు చేశారు. బస్సు రివర్స్ చేసేందుకు వీలుగా రివర్స్ పార్కింగ్ అసిస్టెన్స్ కెమెరా ఉంటుంది. బస్సుకు ముందు వెనక ఎల్ఈడీ బోర్డులుం టాయి. అందులో గమ్యస్థానాల వివరాలు కనిపిస్తాయి. అగ్నిప్ర మాదాలను ముందుగానే గుర్తించి నివారించేందుకు బస్సుల్లో ఫైర్ డిటెక్షన్ సప్రెషన్ సిస్టం (ఎఫ్డీఎస్ఎస్)ను ఏర్పాటు చేశారు. ప్రయాణికులకు సమాచారం చేరవేసేందుకు వీలుగా పబ్లిక్ అడ్రస్ సిస్టం బస్సుల్లో ఉంటుంది. ఈ బస్సులకు ఒక్కసారి ఛార్జింగ్ చేస్తే 325 కిలోమీటర్ల దూరం వరకు ప్రయాణించవచ్చని అధికారులు తెలిపారు.

# కడప ఎంపీ వైఎస్ అవినాష్రెడ్డికి మరోసారి సీబీఐ నోటీసులు

జారీ చేసినట్లు తెలుస్తోంది.

ఉదయ్కుమార్రెడ్డి బెయిల్ పిటిషన్ తిరస్కరణ

మరోవైపు ఇదే కేసులో నిందితుడిగా ఉన్న ఉదయ్కుమార్ రెడ్డి బెయిల్ పిటిషన్ను సీబీఐ కోర్టు తిరస్కరించింది. తనకు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ ఉదయ్కుమార్ దాఖలు చేసిన పిటిషన్పై సీబీఐ కోర్టు ఇవాళ విచారణ చేపట్టింది. అతడికి బెయిల్ ఇస్తే.. దర్యాప్తును ప్రభావితం చేస్తారంటూ సీబీఐ తరఫు న్యాయవాది చేసిన వాదనలతో కోర్టు ఏకీభవించింది. ఉదయ్కుమార్ బెయిల్పై బయటకి వస్తే.. సాక్షులను బెదిరించే అవకాశాలు కూడా ఉన్నాయని సీబీఐ న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ప్రస్తుతం కేసు దర్యాప్తు దశలో ఉందని, పలువురి నుంచి ఇంకా వివరాలు సేకరించాల్సి ఉందని చెప్పారు. వివేకా హత్య సంగతి బయటి ప్రపంచానికి తెలియక ముందే ఉదయ్కుమార్రెడ్డికి తెలిసినట్లు సీబీఐ దర్యాప్తులో తేలినట్లు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. హత్య తర్వాత వివేకా మృతదేహానికి కుట్లువేసి, రక్తపు వాంతులతో చనిపోయారని నమ్మించడంలో ఉదయ్కుమార్రెడ్డిదే కీలక పాత్ర అని సీబీఐ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. వాదనలు విన్న సీబీఐ కోర్టు.. బెయిల్ పిటిషన్ను తిరస్కరించింది.

# సర్కారీ విద్యకు పెద్దపీట

ఆముదాలవలస : అద్వితీయమైన ప్రతిభ చాటుతూ ఉన్నత స్థాయిలో నిలదొక్కుకోవాలని ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. ఇదే సదుద్దేశంతో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విద్య రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారన్నారు.సోమవారం మండలం లోలుగు గ్రామంలో గల కే జి బి వి పాఠశాలలో 1.60 కోట్ల నిధులతో నిర్మించిన అదనపు తరగతి గదులను ఆయన ప్రారంభించారు. నూతన భవనాలను ఇంటర్మీడియట్ విద్యార్థుల కోసం వినియోగించనున్నారు. ఈ సందర్భంగా స్పీకర్ తమ్మినేని మాట్లాడుతూ బాలికలు విద్యలో రాణించినప్పుడే ఉన్నతమైన సామాజిక ప్రగతి సాధ్యం అవుతుందన్నారు.కేజీబీవీ విద్యాసంస్థల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. అన్ని రకాల పూర్తిస్థాయి మౌలిక సదుపాయాల కల్పన లక్ష్యంగా చర్యలకు ఉపక్రమించిందన్నారు. పూర్తిస్థాయి బోధన సిబ్బంది నియామకాలు, పాఠశాల పరిశుభ్రత, విద్యార్థుల ఆరోగ్యం, మెనూ వంటి విషయాల్లో ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందన్నారు.

ఈ దిశగా పాఠశాలల పై సంబంధిత అధికారుల పర్యవేక్షణ కట్టు దిట్టం చేసిందన్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు.విద్యార్థుల ప్రగతి పథంలో పయనించుటమే ఏకైక లక్ష్యం అన్నారు. ఇటీవల విడుదలైన ఇంటర్, పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రభుత్వ యాజమాన్యాల పరిధిలో నిర్వహిస్తున్న పలు కళాశాలలు, పాఠశాలల విద్యార్థులు రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించడం శుభపరిణామం అన్నారు.

# గొన్నవానిపాలెం లో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

## - భారీ అన్న సమారాధన -విశేష స్పందన - స్వామివారికి ప్రత్యేక పూజలు చేసిన మంత్రి అమర్నాథ్

## స్వామివారి సన్నిధిలో ప్రముఖులు





పరవాడ (విజయభాను న్యూస్) : జీవీఎంసీ 85వ వార్డులో గల గొన్నవాన్నపాలెం లో వెలిసిన శ్రీ శ్రీ అభయాంజనేయ స్వామి జయంతి సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు జరపబడినవి.. భక్తులు వేకువజాము నుండే అవి ఆంజనేయ స్వామి వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించారు.. ముందుగా స్వామివారిని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రివర్యులు గుడివాడ అమర్నాథ్ పెందుర్తి శాసనసభ్యులు అన్నం రెడ్డి అదీప్ రాజుపెందుర్తి మాజీ శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు పెందుర్తి మాజీ శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి, గాజువాక ఇంచార్జ్ తిప్పల దేవన్ రెడ్డి తదితరులు అభి ఆంజనేయ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపించారు.. అనంతరం సుమారు 3000 మందికి భారీ అన్న సమారాధన ఏర్పాటు చేశారు.. మీ అన్న సమారాధనను ప్రముఖులు చేతుల మీదుగా ప్రారంభించబడింది.. చుట్టుపక్కల భక్తులు ప్రజలు తదితరులు ఈ అన్న సమారాధనలోపాల్గొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు... అనంతరం సాయంత్రం ఏర్పాటు చేయబడిన పలు సంస్కృతి కార్యక్రమా లు ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి.. ప్రభుత్వ పాఠశాలలో ఇటీవెల్లి జరిగిన పదో తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత (ప్రథమ మరియు ద్వితీయ)సాధించిన విద్యార్థులను ఐటీ శాఖ మంత్రివర్యులు గుడివాడ అమర్నాథ్ అభినందించారు.. ఈ కార్యక్రమంలో ప్రజలు, స్థానికులు ,భక్తులు తదితరులు పాల్గొన్నారు..

# కాగితంతో కళాకృతులు



ములగాడ (విజయభాను న్యూస్) : కాగితంతో వివిధ రకాల పువ్వులను, నౌకలను, పెన్ స్టాండ్లను,ఇంటి నమూనాలను తయారు చేయడం ద్వారా బాలల సృజనాత్మక శక్తి పెరిగి, వారు గొప్ప కళాకారులు అవుతారని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రామ్ అధికారి ఇ.పి. ఎస్. భాగ్యలక్ష్మి అన్నారు. మల్కాపురం శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణా శిబిరంలో సోమవారం ఆమె ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ- బాలలకు శాస్త్రీయ పరిజ్ఞానం ఎంత అవసరమో, కళాకృతులను తయారు చేయడం కూడా అంతే అవసరం అని అన్నారు. అనంతరం కాగితంతో,పనికిరాని అట్టలతో రకరకాల ఇళ్ళ నమూనాలను, పువ్వులను, బొకేలను తయారు చేసారు. ఈ కళాకృతుల వర్క్ షాపు మరొక రెండు రోజులు కొనసాగనున్నది. వీటికి రిసోర్స్ పర్సన్ గా జాతీయ సేవా పథకం సీనియర్ ప్రోగ్రామ్ అధికారి వై.అనసూయా దేవి వ్యవహరించారు. సమావేశంలో బాలలకు కె.సత్తిరాజు, బి.సత్యానందం తగు సూచనలను చేసి వారిని ప్రోత్సహించారు. మొత్తం కార్యక్రమాలను గ్రంథాలయాధికారి వి.అజయ్ కుమార్ పర్యవేక్షించారు. కార్యక్రమంలో బాలలు వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ వర్క్ షాప్ పట్ల పిల్లలు ఆసక్తిని కనపరిచారు. ఈ కార్యక్రమంలో భాగంగా సామాజిక కార్యకర్త మనోహర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. బిస్కట్లను కేకులను పంపిణీ చేశారు.

# నర్సీపట్నం ఎమ్మెల్యే ఖాతాలో మరో మైలురాయి

## గొలుగొండ మండలానికి శాశ్వత చిరునామా చేసిన ప్రయత్నం



అనకాపల్లి జిల్లా నర్సీపట్నం (విజయభాను న్యూస్) : తన జీవితంలో ... నియోజక వర్గంలో... చెరగని ముద్ర వేసేందుకు నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ వేస్తున్న అడుగులు అద్భుత రీతిలో ఫలి స్తున్నాయి. తన భార్య కళావతి చేసిన పూజలు హెూమాలు ప్రతి ధ్వనిస్తున్నాయి. నర్సీపట్నం మెయిన్ రోడ్డు తో పాటు ఎంతో కాలంగా సవాల్ గా తీసుకున్న గొలుగొండ మండలానికి వెళ్లే ఆరిలోవ రోడ్డు ఎట్టకేలకు సరిహద్దురాళ్ళు పాతేందుకు శంకుస్థాపన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కేంద్ర ప్రభుత్వం ఆమోదంతో ఆర్ అండ్ బి, రెవెన్యూ, అటవీ అధికారులు జాయింట్ ఇన్స్పెక్షన్ తో మూడున్నర కిలోమీటర్లు మేర ఇరు ప్రక్కల 24 అడుగుల వెడల్పు తారు రోడ్డు వేసేందుకు ప్రతి నాలుగు అడుగులకు ఒక్క కాంక్రీటు పిల్లర్లు వేసేందుకు సన్నాహాలు చేశారు. నర్సీపట్నం ఆర్డిఓ హెచ్ వి జయరాం, నర్సీపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ చిటికెల భాస్కర నాయుడు, పాడేరు ఆర్ అండ్ బి ఈఈ డి బాలసుందర్ బాబు, నర్సీపట్నం డి ఈ ఎస్ ప్రభు, గొలుగొండ జేఈ ప్రసాదు, గొలుగొండ తాసిల్దారు గారా ఆనందరావు, డిఎఫ్ఓ రాజారావు, రేంజర్ లక్ష్మి నర్సు, గొలుగొండ మండల పార్టీ అధ్యక్షులు లెక్కల సత్యనారాయణ, ఎంపీపీ మణికుమారి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు లోచల సుజాత, పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు కాంట్రాక్టర్ గంగాధర్ తో పాటు పాల్గొన్నారు.

## డిగ్రీ విద్యార్థులకు ఉచిత శిక్షణ

**శ్రీకాకుళం :** ఎస్సీ, బీకాం పూర్తి చేసిన డిగ్రీ విద్యార్థులకు పేషెంట్ రిలేషన్ అసోసియేట్ కోర్సులో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు బొల్లినేని మెడిస్కిల్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సీహెచ్.నాగేశ్వరరావు కనపకటనలో తెలిపారు. ఏపీఎస్ఎస్డీసీ, సీడాప్ సహకారంతో శ్రీకాకుళం జిల్లాలోని ఎచ్చెర్లలోని టీటీడీసీలో 3 నెలల పాటు శిక్షణ ఇచ్చి కార్పొరేట్ ఆసపత్రుల్లో ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. ఉచిత వసతి, భోజనం సౌకర్యం ఉంటాయని చెప్పారు.

# 3,4,5 తరగతుల పిల్లలకు తర్ల్ ప్రోగ్రాం



భీమునిపట్నం : విజయభాను న్యూస్ : ఈ వేసవి సెలవుల్లో తర్ల్ ప్రోగ్రాం ద్వారా 3,4, 5 తరగతులు చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థుల ఇంటికి వెళ్లి వారికి చదువుపట్ల ఆసక్తి పెంచేందుకు పుస్తకాలు ఇచ్చినట్లు తగరపువలస అంబేద్కర్ స్కూల్ ప్రధానోపాధ్యాయిని పద్మావతి అన్నారు. స్థానిక విలేకరులతో ఆమె మాట్లాడుతూ వేసవి కాలంలో పిల్లలు చదువుపై ఆసక్తి చూపాలనే ఉద్దేశ్యం తో ఈ తర్ల్ సమ్మర్ క్యాంపు ప్రారంభమయిందనీ అన్నారు. ఇందులో భాగంగా జి.దుర్గా ప్రసాద్, లీలామణి, రమేష్ తదితర అంబేద్కర్ స్కూల్ ఉపాధ్యాయులు తో కలిసి నేను 3,4,5 తరగతులు చదువు తున్న విద్యార్థినీ, విద్యార్థులు ఇండ్లకు వెళ్లి వారికి తెలుగు,లెక్కలు,ఇంగ్లీషు పుస్తకాలు ఇచ్చి వేసవి కాలం సెలవులు అయిన తరువాత తిరిగి స్కూల్ కు ఇచ్చీమని చెపుతున్నట్లు అన్నారు. అదియే కాకుండా కొత్త వారిని స్కూల్ లో చేర్పించుకున్నట్లు తెలిపారు. ఇదియే కెన్సస్ అప్డేషన్ వ్రాస్తున్నట్లు చెప్పారు.

## బీజేపీ 1,2 వార్డుల అధ్యక్షురాలు ఆధ్వర్యంలో

# భక్తులకు ప్రసాద వితరణ

భీమునిపట్నం : విజయభాను న్యూస్: హనుమాన్ జయంతి సందర్భంగా తగరపువలస కూడలి వద్ద ఉన్న అభయ ఆంజనేయ స్వామి ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ 1,2 వార్డు అధ్యక్షులు శీరపు రామలక్ష్మి ప్రత్యేక పూజలు చేసారు. అనంతరం ఆమె ఆలయం నకు వచ్చిన భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో రాక్షస పాలన పోయి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండేటట్లు మంచి పాలన రాష్ట్రంలో రావాలని హనుమంతునికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పంపాన శ్రీధర్, ఆర్ఎస్ఎస్ తగరపు వలస మండల్ ప్రముఖ్ జీరు సురేష్ రెడ్డి,వార్డు ఓబీసీ మోర్చా ప్రెసిడెంట్ పంపాన సుబ్రహ్మణ్యం, వెంకటరెడ్డి, ఐనాడ మాధవ్, శీరపు ధరణి, రాంబాబు, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

# స్పందన కార్యక్రమంలో 4 అర్జీలు



భీమునిపట్నం, విజయభాను న్యూస్ : జోన్-1, జివిఎంసి జోనల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంకు 4 అర్జీలు వచ్చినట్లు భీమిలి జోనల్ కమీషనర్ బి.రాము తెలిపారు. వీటిలోపట్టణ ప్రణాళిక విభాగంనకు- 2,ఇంజనీరింగ్ విభాగానికి - 2 వచ్చాయనీ చెప్పారు.తదుపరి చర్యలకు సంబంధిత శాఖాధిపతులకు పంపడం జరిగిందనీ ఆయన అన్నారు.

# ఘనంగా హనుమాన్ జయంతి ఉత్సవాలు



పరవాడ (విజయభాను న్యూస్) : పరవాడ గ్రామంలో వైశాఖ బహుళ దశమి హను మాన్ జయంతి పర్వదిన సంద ర్భంగా పరవాడ సంతబయలు వద్ద, సబ్ స్టేషన్ వద్ద, సినిమహల్ జంక్షన్ వద్ద ఆంజనేయస్వామి దేవాలయం లో రాష్ట్ర సిఇసి సభ్యులు పైల శ్రీనివాసరావు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి దైవ దర్శనం చేసుకోవడం జరిగింది.,అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా అంజనీ పుత్రుడు అభయాంజనేయుడి ఆశీస్సులతో ప్రతి ఒక్కరికి ఆయురారోగ్యాలను ప్రసాదించాలని స్వామి వారిని ప్రార్థించారు. అనంతరం హనుమాన్ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నసమరాధన కార్యక్రమాన్ని వారి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ యొక్క కార్యక్రమంలో పరవాడ సర్పంచ్ సిరిపురపు అప్పల నాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రాము నాయుడు, పరవాడ ఉప సర్పంచ్ బండారు రామరావు, పెద్ద చెరువు రైతు సంఘం అధ్యక్షులు రెడ్డి శ్రీనివాసరావు, మండల జెసిఎస్ కన్వీనర్ వెన్నెల సన్యాసిరావు, వై.సి.పి నాయకులు పైల పైడం నాయుడు, ఆలయం కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఆంజనేయస్వామి వారికి

# కంచు మకరతోరణం



**భీమునిపట్నం, విజయభాను న్యూస్ :** హనుమాన్ జయంతి సందర్భంగా తగరపు వలస కూడలి వద్ద ఉన్న అభయ ఆంజనేయ స్వామి ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ 1,2 వార్డు అధ్యక్షులు శీరపు రామలక్ష్మి ప్రత్యేక పూజలు చేసారు. అనంతరం ఆమె ఆలయం నకు వచ్చిన భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో రాక్షస పాలన పోయి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండేటట్లు మంచి పాలన రాష్ట్రంలో రావాలని హను మంతునికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పంపాన శ్రీధర్, ఆర్ఎస్ఎస్ తగరపు వలస మండల్ ప్రముఖ్ జీరు సురేష్ రెడ్డి,వార్డు ఓబీసీ మోర్చా ప్రెసిడెంట్ పంపాన సుబ్రహ్మణ్యం, వెంకటరెడ్డి, ఐనాడ మాధవ్, శీరపు ధరణి, రాంబాబు, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

## నారా లోకేష్ కి యువగళంకు మద్దతుగా

# చోడవరంలో టీడీపీ శ్రేణుల భారీ ర్యాలీ

## - ఉత్సాహంగా పాల్గొన్న తెలుగు తమ్ముళ్లు



చోడవరంలో నారా లోకేష్ కి మద్దతుగా ర్యాలీ నిర్వహిస్తున్న టీడీపీ నాయకులు

చోడవరం (విజయభాను న్యూస్) : నారా లోకేష్ ప్రారంభించిన ఇవ్వగలం పాదయాత్రకు మద్దతుగా చోడవరం లోని టిడిపి శ్రేణులు సోమవారం సాయంత్రం భారీ ర్యాలీ నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ ఎస్ ఎన్ రాజు , చోడవరం నియోజకవర్గ ఇన్చార్జ్ బత్తుల తాతయ్య బాబు, తదితరుల ఆధ్వర్యంలో చోడవరం - అనకాపల్లి ప్రధాన రహదారి లో గల గజపతినగరం, గోవాడ, అంబేరుపురం గ్రామాల మీదుగా వెంకన్నపాలెం వరకు పాదయాత్ర నిర్వహించారు. టిడిపి నాయకులు గూనూరు మల్లు నాయుడు, పెదబాబు, మాజీ జెడ్పీటీసీ సభ్యులు కనిశెట్టి మత్స్యరాజు, మండల పార్టీ అధ్యక్షులు బొడ్డేడ నాగ గంగాధర్, దొడ్డి కిషోర్, వేగి శ్రీనివాసరావు, వేగి ముత్యాల నాయుడు, మజ్జి గౌరీ శంకర్, పూతి కోటేశ్వరరావు, నాని కుమార్, జెట్టి మాణిక్యం, కేదారిశెట్టి గుప్తా, కని శెట్టి రాము నాయుడు, టిడిపి యూత్ లీడర్ కని శెట్టి నాగరాజు, ఆళ్ల రామకృష్ణ, ముడుసు గోవింద, ఎంపిటిసి చిన్న, నాలుగు మండలాల్లో గల టిడిపి నాయకులు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, టిడిపి కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విజయభాను సంపాదకీయం

## ఏ వ్యక్తికైనా బలం... బలగం...

తన కుటుంబం. కుటుంబం అంటే పెద్ద బలగం అని, స్నేహితులు, బంధువుల సమూహం అని అర్థం. ఇటీవల వచ్చిన బలగం సినిమా... కుటుంబ ప్రాధాన్యతని, కుటుంబంలోని వ్యక్తులంతా కలిసివుంటే...అదే బలగం అని చెప్పింది. 'నా ఇంటి పేరు ప్రపంచం/ ప్రజలే నా కుటుంబం/ వెదజల్లుతా దిగ్దిగంతం/ అభ్యుదయ సుగంధం అప్పుడు నా జీవితమే ఒక ప్రబంధం' అంటారు సినారె. జననంతో మొదలయ్యే మనిషి జీవనచక్రం మరణంతో ముగుస్తుందని అందరికీ తెలిసిందే. మనిషి చనిపోవడం అంటే... చెట్టు 'కూకటివేళ్లతో సహా కూలిపోవడం'గా గాథా సప్తశతి వ్యాఖ్యానిస్తుంది. చెట్టు ఆధారంగా ఎంత జీవం పెనవేసుకుని వుంటుందో... మనిషి ఆధారంగానూ అంతే జీవితాలు, బంధాలు పెనవేసుకుని వుంటాయి. అందుకే 'సంఘం శరణం గచ్ఛామి' అంటాడు బుద్ధుడు. మనిషి సంఘజీవి. కుటుంబం సమాజానికి ప్రాథమిక కొలబద్ద. మనిషి నలుగురితో కలిసి జీవించాలనుకుంటాడే తప్ప ఒంటరిగా బతకాలనుకోడు. 'మనిషికేం కావాలి... కాసింత దయ, కూసింత ప్రేమ' అంటాడు బుచ్చిబాబు. అవేమీ లేకుండా ఎవరికి వారు బందీలుగా బతకడం... ఎదురెదురుగా వున్నా పలకరించుకోలేనంత బిజీగా కాలం దొర్లించడం ఎడారితనం. ఈ ఎడారితనాన్ని పెట్టుబడిదారీ వ్యవస్థ మనిషి జీవితంనిండా ఒంపుతోంది.

ఉమ్మడి కుటుంబంలో ఎందరున్నా కలిసే వుండటం, ఉమ్మడి ఆస్తులు, ఆదాయాలు అన్నీ ఒక్కమాట మీద నడుస్తుండేవి. ఆ వ్యవస్థలో కుటుంబ సభ్యులందరికీ సాంఘిక, ఆర్థిక రక్షణ, విలువల పరమైన సౌకర్యాలు సమకూరేవి. ఒకరిపట్ల ఒకరికి ప్రేమాభిమానాలు సమృద్ధిగా వుండేవి. పారిశ్రామికీకరణ, శ్రమ విభజన, ఆధునిక విద్యా విధానం, వ్యక్తిగత గోప్యత, సాంకేతిక రంగంలో మార్పులు, ప్రపంచీకరణ వంటివి ఉమ్మడి కుటుంబ వ్యవస్థపై ప్రభావం చూపింది. మనషుల మధ్య, మనసుల మధ్య ఇరుకుతనం పెంచింది. పాశ్చాత్య సంస్కృతీ, గ్లోబలైజేషన్ మన నట్టింట తిష్ట వేసింది. ఉమ్మడి కుటుంబాలు వ్యష్టి కుటుంబాలుగా రూపాంతరం చెందాయి. ప్రస్తుతం ఆ వ్యష్టి కుటుంబాల స్థానే- నేను, నా కుటుంబం అనే ధోరణి పెరిగింది. వ్యక్తిగత స్వార్థం ప్రబలింది. 'మెదడే పెరిగి, హృదయం తరిగి/ నరుడే ఈనాడు వానరుడైనాడు' అంటాడు దాశరథి. మధురస్మృతులను పోగుచేసుకోలేని వ్యక్తి... సమాజానికి, కుటుంబానికి, చివరకు తనకు తానే భారమవుతాడు. తాను, తన కుటుంబం సంకుచిత తత్వంతో వలసపక్షిలా ఊరు దాటి, రాష్ట్రం దాటి, దేశం దాటి పోతున్నాడు. వృద్ధులైన తల్లిదండ్రులున్నా... లంకంత ఇంటిలో బిక్కుబిక్కుమంటూ వుండాలి. లేదా వృద్ధాశ్రమాల్లో కాలం గడపాలి. 'మానవ సంబంధాలన్నీ ఆర్థిక సంబంధాలే'నని కారల్ మార్క్స్ ఏనాడో చెప్పాడు. ఆ నిజాన్ని నేటి సమాజం రుజువు చేస్తోంది.

శతాబ్దాలుగా సమాజంలో ఆర్థిక సంబంధాలు, ఉత్పత్తి సంబంధాలు మారుతున్న క్రమంలోనే కుటుంబాల్లోనూ మార్పులు వచ్చాయి. ఈ నేపథ్యంలో కుటుంబ వ్యవస్థ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడానికే ప్రతి ఏడాది మే 15న 'అంతర్జాతీయ కుటుంబ దినోత్సవం' నిర్వహిస్తున్నారు. ఏ తల్లిదండ్రులైనా తమ పిల్లలు మంచి పొజిషన్‌లో వుండాలని, చాలా ఎత్తుకెదగాలని కోరుకుంటారు. అయితే, చిన్నప్పటి నుంచి ప్రేమా ఆప్యాయత మధ్య పెరిగిన పిల్లలే తల్లిదండ్రులను పట్టించుకోకపోతే... కంప్యూటర్లు, డాలర్ల మధ్య పెరిగే పిల్లలు వారి తల్లిదండ్రులను ఎలా చూస్తారు? మానవ సంబంధాల మధ్య వచ్చిన ఈ గ్యాప్‌ని తగ్గించుకోగలిగితే... ఈ కుటుంబ దినోత్సవానికి సార్థకత కలిగినట్లే. 'పిల్లల కోసం తల్లిదండ్రులు ఆనందంగా ఎదురు చూడాలిగానీ, బాధతో కాదు. సంక్రాంతికి వచ్చెళ్లండి... మిగతా పదకొండు నెలలు మీతో గడిపిన జ్ఞాపకాలతో సంతోషంగా ఎదురు చూస్తాం. అంతేగానీ, పిల్లలు వస్తారా... అసలు బతికుండగా వస్తారా అని.. గుమ్మంలో ఎదురుచూసే దౌర్భాగ్యం ఎందుకురా తల్లిదండ్రులకి' అని ఓ సినిమాలో చెబుతారు. నిజమే.. ఉమ్మడి కుటుంబాలు విచ్ఛిన్నం అయిన తర్వాత, పెద్దలు అనాథలు, పిల్లలు కుటుంబంలోని పెద్దల ప్రేమలు, బంధాల విలువలు తెలీకుండా బతికేస్తున్నారు. కుటుంబంలోని వ్యక్తులంతా నెలకో రెండునెల్లకో... కనీసం ఏడాదికో కలిసి... సంతోషంగా గడపగలిగితే... ఆ బంధాల విలువ, అందులోని మాధుర్యం భవిష్యత్తరాలూ చవిచూస్తాయి. కుటుంబంలోని సభ్యులంతా ఒక్కటిగా వుంటే అంతకుమించిన బలగం ఇంకేముంటుంది?

# జిల్లా బాస్కెట్ బాల జట్టు ఎంపిక



మధురవాడ (విజయభాను న్యూస్) : మే16నుండి19 వరకు పశ్చిమగోదావరిలోని పాలకొల్లులో జరిగే 6వ ఆంధ్రప్రదేశ్ యూత్ అంతర్ జిల్లా బాలబాలికల బాస్కెట్‌బాల్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొనే విశాఖపట్నం జిల్లా జట్లను జిల్లా బాస్కెట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షులు సునీల్ మహంతి,కార్యదర్శి జి భూషణరావు,సభ్యులు కె.వి బాలకృష్ణ. సిఐ,వి.దొరబాబు ఆధ్వర్యంలో సోమవారం మధురవాడ చంద్రంపాలెం ఉన్నత పాఠశాల ఆవరణంలో ప్రకటించారు. ఎంపిక అయిన క్రీడాకారులు బాలుర జట్టు - 1.ఎం.హర్ష 2.కె.రిథిల్,3.కె.మహేష్,4.కె. తేజేష్,5.ఓ.నికిల్,6.వి. అభిరామ్,7.నకుల్ కుమార్, 8.ఎం.ప్రశాంత్,9.ఆశిష్, 10.ఎం.వి.సామ్ సాథివిక్, 11.సిద్ధార్థ,12.జి.సింహాద్రి కోచ్-పి.జగదీష్ బాలికలబృందం 1.ఎన్.కళ్యాణి 2.కె.పావని 3.మాధురి ప్రియ 4.ఆర్.భావన,5.బి.తేజాంబిక6.పి.ప్రవల్లిక 7.వి.సునీత 8.ఎస్.చంద్రిక,9.దీక్షిత నాయుడు 10.వై.రహిత 11.బి.యాషిక ,12.కె.వి.సమ్యమాన కోచ్- ఆర్.సునీల్ రెడ్డి మేనేజర్ పూజ లను ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా ఎంపికైన క్రీడాకారులకు జిల్లా బాస్కెట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు సునీల్ మహంతి అభినందనలు తెలిపారు.

# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



మధురవాడ (విజయభాను న్యూస్) : జీవీఎంసీ జోన్ 2 పరిధి 6 వ వార్డు పీఎం పాలెం రామాలయం ఆలయంలో ఆదివారం హనుమాన్ జయంతిని అంగరంగ వైభవంగా కొప్పాక రామకృష్ణ, మరియు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. టీడీపీ మాజీ మంత్రి, ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే గంట శ్రీనివాస్ తనయుడు రవితేజ తో కలిసి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సుమారు 2000 మంది భక్తులకు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం టీడీపీ, జనసేన భీమిలి నియోజకవర్గం ఇంచార్జిలు కోరాడ రాజబాబు, డా. పంచకర్ల సందీప్, దాసరి శ్రీనివాస్, గాదె రోశిరెడ్డి, ఈ ఎన్ ఎస్ చందర్రావు, పిల్లా వెంకటరావు, స్వామి, ఆలయ ప్రధాన అర్చకుడు రామకృష్ణ, బలరాం పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## 17న పాలిసెట్ ప్రవేశ పరీక్ష..
### ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుతించరు

హైదరాబాద్ : రాష్ట్రంలోని పాలిటెక్నిక్ కోర్సుల్లో ప్రవేశాల నిమిత్తం నిర్వహించే పాలిసెట్ ప్రవేశ పరీక్షకు సంబంధిత అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. మే 17వ తేదీన(బుధవారం) ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారు. ఈ ప్రవేశ పరీక్ష ద్వారా రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రయివేటు పాలిటెక్నిక్ కాలేజీల్లో ఇంజినీరింగ్, నాన్ ఇంజినీరింగ్ డిప్లొమా కోర్సులతో పాటు వ్యవసాయ, ఉద్యానవన, వెటర్నరీ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాలు కల్పించనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 296 పరీక్షా కేంద్రాల్లో ఎంట్రెన్స్ టెస్టు నిర్వహించనున్నారు. అబ్బాయిలు 58,468 మంది, అమ్మాయిలు 47,188 మంది దరఖాస్తు చేసుకున్నారు. మొత్తంగా 1,05,656 మంది ఈ పరీక్షకు హాజరు కానున్నారు.

నిమిషం ఆలస్యమైనా అనుమతించరు.. పాలిసెట్ ఎంట్రెన్స్ టెస్టుకు హాజరయ్యే విద్యార్థులు ఒక గంట ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని అధికారులు సూచించారు.

నిమిషం ఆలస్యమైనా పరీక్షా కేంద్రంలోకి అనుమతించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. విద్యార్థులు తమ వెంట హెచ్‌బీ బ్లాక్ పెన్సిల్, ఏరేసర్, బ్లూ లేదా బ్లాక్ పెన్ తీసుకోని రావాలని సూచించారు. హాల్ టికెట్ మీద ఫోటో ప్రింట్ కాని వారు ఒక పాస్‌పోర్టు సైజు ఫోటోను వెంట తెచ్చుకోవాలని సూచించారు.

# సమకవియం

## సృష్టి రహస్యం

జననం మరణమైనా
శాశ్వతం అశాశ్వతమైనా
కొటీశ్వరుడు భిక్షకుడైనా
చక్రం తిప్పే నాయకుడు
పదవిచ్యుతుడై ఒంటరివాడైనా
పండుబీజమైనా
ఆకులు రాలి చెట్లకు ఎరువైనా
బిందువు వానైనా

స్త్రీ పురుష సమాగమం
బీజోత్పత్తికి అంకురమైనా
కోయిల మధుర గానమాలపించినా
అంతా సృష్టిలో అంతర్భాగమే
సృష్టికి ఎదురీదక
ఫలితాలను సంతృప్తుడై
ఆస్వాదించడమే కర్తవ్యం

కవిత రచన :
సి. ప్రతాప్

# పంచాంగం

మాసం : వైశాఖం, ద్వాదశి రా. 11.36
ఉత్తరాభాద్ర ఉ. 8.50 వ.రా. 8.22ల 9.54

మంగళవారం
16-05-2023

a **మేషం** : ప్రముఖుల సహాయంతో ఒక సమస్య నుంచి క్షేమంగా బయట పడతారు. ఖర్చులు, చెల్లింపులు ప్రయోజనకరంగా ఉంటాయి. ఇతరుల విషయా లకు దూరంగా ఉండటం క్షేమదాయకం. రుణం ఏ కొంతైనా తీర్చాలన్న మీ సంకల్పం నెరవేరుతుంది. స్త్రీలు గృహాలంకరణ, విలాస వస్తువుల పట్ల శ్రద్ధ కనబరుస్తారు. b **వృషభం** :పారిశ్రామిక రంగాల వారికి కార్మికులతో సత్సంబంధాలు నెలకొంటాయి. క్యాటరింగ్ పనివారలు, చేతివృత్తుల వారికి ఆశాజనకం. తరచూ వేడుకలు, శుభకార్యాలలో పాల్గొంటారు. ఆరోగ్యం విషయంలో తగు జాగ్రత్తలు అవసరం. ఖర్చులు, చెల్లింపుల్లో ఏకాగ్రత వహించండి. విద్యార్థుల్లో ఏకాగ్రత, పట్టుదల చోటు చేసుకుంటాయి. c **మిధునం** : మీ యత్నాలు కొంత ఆలస్యంగానైనా పరిపూర్ణంగా పూర్తవుతాయి. నూతన పెట్టుబడులు, వ్యాపారాలకు అనుకూలం. చేపట్టిన పనుల్లో శ్రమాధిక్యత, ప్రయాసలు ఎదుర్కొంటారు. స్త్రీలకు బంధువుల వైఖరి నిరుత్సాహం కలిగిస్తుంది. అవివాహితులు శుభవార్తలు అందుకుంటారు. బంధువులతో మనస్పర్థలు తలెత్తుతాయి. d **కర్కాటకం** : వస్త్ర, బంగారం, వెండి, ఫ్యాన్సీ వ్యాపారులకు పురోభివృద్ధి. మిత్రుల సహకారంతో కొత్త యత్నాలు మొదలెడతారు. ఆధ్యాత్మిక విషయాలపట్ల ఆసక్తి పెరుగుతుంది. ఉద్యోగస్తులు పై అధికారులను మెప్పిస్తారు. నిరుద్యోగులకు ఇంటర్వ్యూలు అనుకూలిస్తాయి. స్పెక్యులేషన్ రంగాల వారికి నిరుత్సాహం తప్పదు. e **సింహం** :నిరుద్యోగులు, చేతి వృత్తుల వారికి ఆశాజనకం. వేడుకలు, శుభకార్యాల్లో అందరినీ ఆకట్టుకుంటారు. ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది. భాగస్వామిక చర్చల్లో కొత్త విషయాలు చోటు చేసుకుంటాయి. పారిశ్రామిక రంగాల వారికి ఊహించని చికాకులు ఎదురవుతాయి. ఆర్థిక లావాదేవీలు సామాన్యంగా ఉంటాయి. f **కన్య** :ఆత్మీయుల నుంచి ఆహ్వానాలు అందుకుంటారు. వ్యాపారాలకు కొత్త కొత్త పథకాలు, ప్రణాళికలు రూపొందిస్తారు. దంపతుల మధ్య పలు ఆలోచనలు చోటు చేసుకుంటాయి. ధన వ్యయంలో ఏకాగ్రత వహించండి. చేపట్టిన పనులు ఆశించినంత చురుకుగా సాగవు. ఎదురు చూడకుండానే మీకు కొత్త అవకాశాలు లభిస్తాయి. g **తుల** : ఖర్చులు, చెల్లింపుల్లో ఏకాగ్రత వహించండి. ద్విచక్ర వాహనంపై దూర ప్రయాణాలు మంచివి కాదని గమనించండి. వస్త్ర, ఫ్యాన్సీ, మందులు, రసాయన సుగంధ ద్రవ్య వ్యాపారులకు పురోభివృద్ధి. కోర్టు వ్యవహారాలలో ప్లీడరు, ప్లీడరు గుమస్తాలకు ఊహించని చికాకులు ఎదురవుతాయి. ఖర్చులు అధికమవుతాయి. h **వృశ్చికం** :ఆలయాలను సందర్శిస్తారు. బంధువులతో తెగిపోయిన సంబంధాలు బలపడతాయి. ఆత్మీయుల కలయిక సంతోషం కలిగిస్తుంది. వ్యాపారాభివృద్ధికై చేయు కృషిలో రాణిస్తారు. రావలసిన ధనం అందటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. మీ కార్యక్రమాలు, పనులు వాయిదా వేసుకోవాల్సి వస్తుంది. i **ధనుస్సు** :వ్యాపారాల విస్తరణలు, పరిశ్రమల స్థాపనలకు కావలసిన అనుమతులు మంజూరు కాగలవు. ఒక వ్యవహారం నిమిత్తం న్యాయవాదులతో సంప్రదింపులు జరుపుతారు. గృహంలో ఒక శుభకార్యానికి అనువైన పరిస్థితులు నెలకొంటాయి. మీ విలువైన వస్తువులు, పత్రాల విషయంలో తగు జాగ్రత్తలు అవసరం. j **మకరం** :స్త్రీలకు బంధువుల రాక వల్ల ఒత్తిడి, పనిభారం అధికమవుతాయి. పత్రిక, ప్రైవేటు సంస్థల్లోని వారికి యాజమాన్యం తీరు ఆందోళన కలిగిస్తుంది. చేతివృత్తులు, క్యాటరింగ్ పనివారలకు సదవకాశాలు లభిస్తాయి. ఏజెన్సీ, నూతన కాంట్రాక్టుల విషయంలో పునరాలోచన అవసరం. గృహ నిర్మాణాలు, మరమ్మతులు అనుకూలిస్తాయి. k **కుంభం** :తలచిన పనుల్లో జయం లాంటి శుభ సూచకాలున్నాయి. ఎంత ధనం వెచ్చించినా కోరుకున్న వస్తువు దక్కించుకుంటారు. స్త్రీలకు నూతన పరిచయాలు, చుట్టుప్రక్కల వారి నుంచి ఆహ్వానాలు అందుతాయి. హామీలు, మధ్యవర్తిత్వాలకు దూరంగా ఉండటం మంచిది. ఒక వ్యవహారం అనుకోకుండా మీకు అనుకూలిస్తుంది. L **మీనం** :ఆడిటర్లు, అకౌంట్స్ రంగాల వారికి ఒత్తిడి, పనిభారం అధికం. నిరుద్యోగులు చేపట్టిన ఉపాధి పథకాల్లో నిలదొక్కుకుంటారు. క్రయ విక్రయాలు లాభసాటిగా సాగుతాయి. కాంట్రాక్టర్లకు నూతన టెండర్ల విషయంలో లౌక్యం అవసరం. నూతన పెట్టుబడులు, లీజు, ఏజెన్సీలు లాభిస్తాయి.

# పురాణాలలో స్త్రీ పురుష అంతర్భేద కథలు



**భా**రత దేశంలో స్త్రీల పట్ల వివక్ష చూపిస్తారని ఒక అపవాదు ఉంది. కానీ మీరు చరిత్ర ని తిరగేస్తే ఇది నిజం కాదని స్పష్టమవుతుంది. పురాణాలలో ఈ సంప్రదాయానికి వ్యతిరేక ఉదాహరణలు బోలెడు కనిపిస్తాయి. అనేక సందర్భాలలో స్త్రీ పురుష తత్వాల మధ్య విభజన రేఖ అస్పష్టం గా ఉండటం మీకు కనపడుతుంది..పురాతన కవులు, రచయితలు ఈ స్త్రీ పురుష వివక్ష ని ధైర్యంగా తరచి చూసి ఒక్కోసారి మార్చడానికి కూడా ప్రయత్నించారు. మీ కర్మానుసారం మీరు ఆడ, మగ గానో, జంతువుగానో లేదా చెట్టుగానో పుడతారు. ఎలా పుట్టినా మృత్యు సమయం లో ఆత్మ జీర్ణ వస్త్రాన్ని విడిచిపెట్టినట్లు ఈ శరీరాన్ని వదిలి వెళ్ళిపోతుంది. అందుకే ఆత్మ స్త్రీ లేదా పురుష లింగం కాదు. ఇప్పుడు మనం హిందూ పురాణాలలో లింగ వివక్ష కి అందని కథలు చూద్దాము. ఈ కథలలో మగవారు ఆడవారి పాత్ర పోషించడానికి సిద్ధపడ్డ సంఘటనలు,మగవారు గా బ్రతికిన ఆడవారు,ఇంకా ఆడా మగా ఒకటే అని నిరూపించే కథలని చూద్దాము. ఇవి చదివి మీ భావాలని, కామెంట్లని దిగువ తెలియ చెయ్యడానికి సంకోచించకండి.

**అర్ధనారీశ్వరుడు:** అర్ధనారీశ్వర శబ్దానికి సగం స్త్రీ సగం పురుష తత్వం కలిగిన భగవంతుడని అర్థం. మహా శివుడు మరియు ఆయన దేవేరి పార్వతి యొక్క ఏక రూపం ఈ అర్ధనారీశ్వరం. ఈ రూపం పురుష స్త్రీ తత్వాల ఏకీకరణకి ప్రతీక. ఒకళ్ళు లేకుండా ఇంకొకళ్ళు లేరూని, ఒకళ్ళు ఇంకొకళ్ళ కంటే ఎక్కువ కాదు అనీ, మరియు తనలో ఈ రెండు లక్షణాలనీ ఉంచుకున్నవాడే పరిపూర్ణ జీవితం గడపవచ్చనీ ఈ రూపం మనకి తెలియచేస్తుంది.

మోహిని శ్రీ మహా విష్ణువు అవతారం గా మోహినీ అవతారం మనకి హిందూ పురాణాలలో చాలా చోట్ల కనిపిస్తుంది. ఈ రూపాన్ని గురించి మూడు ముఖ్య కథలు చెప్తారు. మొదటిది సాగర మథనం తరువాత అమృతానికి సంబంధించిన తగవు తీర్చడానికి వచ్చిన రూపం. శ్రీ మహా విష్ణువు అందమైన మోహినీ రూపం ధరించి తెలివిగా అమృతాన్ని దేవతలకి మాత్రం పంచుతాడు. రెండోది పరమేశ్వరుణ్ణి భస్మాసురుడు అనే రాక్షసుడి బారి నుండీ కాపాడిన మోహినీ అవతారం.ఈ మనోహరమైన మోహినీ అవతారం భస్మాసురుడు తననను తాను అంతం చేసుకు నేటట్లు చేసింది. మనోహరమైన మోహినిని పరమేశ్వరుడు మోహించడం వల్ల అయ్యప్ప జననమయ్యింది. అయ్యప్ప దక్షిణ భారతం లో ప్రసిద్ధి చెందిన భగవత్ స్వరూపం. ఇంక మూడోది మహా భారతంలో. అర్జునుడి కొడుకైన అరవనుణ్ణి యుద్ధం లో పాండవుల విజయం కోసం బలి ఇవ్వ వలసి వస్తుంది.కానీ అరవణుడికి చనిపోయే ముందు వైవాహిక సుఖాలని అనుభవిం చాలని కోరిక ఉంటుంది.కానీ చావు రాసి పెట్టి ఉన్న ఈ మనిషి ని పెళ్ళాడేందుకు ఏ స్త్రీ ముందుకురాకపోయేసరికి శ్రీ కృష్ణుడే మోహిని గా మారి అరవనుణ్ణి పెళ్ళాడి అతను చనిపోయాకా దఃఖిస్తాడు.

శిఖండి ద్రుపద మహారాజుకి కుమార్తె గా పుట్టిన శిఖండి ని మగ పిల్లవాడిలాగ పెంచుతారు. కొన్ని కథల ప్రకారం శిఖండి కి అమ్మాయినిచ్చి పెళ్ళి చేసారుట కూడా. శిఖండి తన స్త్రీ తత్వాన్ని

## సంకీర్తన

తాను వైవాహిక జీవితం గడపడానికీ , భీష్ముడిని చంపటానికీ ఒక యక్షునికిచ్చినట్లు కూడా కొన్ని కథలు ప్రచారం లో ఉన్నాయి. చాలా కథల ద్వారా శిఖండి ఆడా ఉభయ లింగం అని తెలుస్తుం ది. బృహన్నల తనని తిరస్కరించాడన్న కోపం తో ఊర్వశి అర్జునుడిని ఒక సంవత్సరం స్త్రీగా మారతాడని శపిస్తుంది.కానీ ఈ శాపం అజ్ఞాతవాసం ఆఖరి సంవత్సరం లో విరాట మహారాజు కొలువులో బృహన్నల అనే స్త్రీలా ఉండటానికి ఒక వరంలా పనికొచ్చింది. కానీ కొంతమంది ఆ శాపం వల్ల అర్జునుడు స్త్రీగా కాకుండా నపుంసకుడిగా మారాడని కూడా అంటారు.

సుద్యుమ్న/ఇల పరమశివుడి తోట లోకి అనుమతి లేకుండా పొరపాటున ప్రవేశించడం వల్ల తన జీవితం లో సగ భాగం స్త్రీగా మారతాడని మగవాడిగా పుట్టిన సుద్యుమ్నుడికి శాపం వచ్చింది. అతను ప్రతీ నెలా తన తత్వాన్ని(లింగాన్ని) మార్చుకుంటుం డేవాడు. అతని స్త్రీ స్వరూపాన్ని ఇల గా వ్యవహరిస్తారు.

# జనం పాదాల కింద జగన్ నలిగిపోవాల్సిందే

## రాజాం నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్, మాజీమంత్రివర్యులు కోండ్రు మురళీమోహన్





రాజాం (విజయభాను న్యూస్ : : యువగళం పేరుతో నారా లోకేష్ బాబు రాష్ట్రంలో చేపట్టిన పాదయాత్ర తో వచ్చే సార్వత్రిక ఎన్నికలలో జనం పాదాల కింద జగన్మోహన్ రెడ్డి నలిగిపోవాల్సిందేనని రాజాం నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్, మాజీమంత్రివర్యులు కోండ్రు మురళీమోహన్ అన్నారు. యువగళం పాద యాత్రలో లోకేష్ బాబు సోమవారం నాటికి 100 రోజులు పూర్తి చేసుకొని, 1200 కిలో మీటర్లు నడిచిన సందర్భంగా, సంఘీభావం కోసం రాజాం నియోజకవర్గం లోని రేగిడి మండలం బూరాడ గ్రామం నుంచి రాజాం పోలిపల్లి అమ్మవారి గుడి వరకు సుమారు 10 కిలోమీటర్లు కోండ్రు పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ వైసీపీ ప్రభుత్వం గద్దెనెక్కినప్పటి నుంచి అప్రజాస్వామిక పాలన చేస్తూ, ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసి, రాష్ట్రాన్ని పీకల్లోతూ అప్పుల్లోకి నెట్టిందని ఎద్దేవా చేసారు. ఈ విషయాన్నీ ప్రతీ వ్యక్తి గుర్తించాడని, వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేసారు.

ఈ కార్యక్రమం లో రాజాం టౌన్ నాయకులు టంకాల కన్నం నాయుడు, శాసపు భవానమ్మ, శాసపు రమేష్ కుమార్, జిటి నాయుడు, పొట్టా చిట్టిబాబు, నంది సూర్య ప్రకాశరావు, బనిశెట్టి వెంకటరావు, ఉరిటి సురేంద్ర, పొట్నూరు ఈశ్వరరావు, పిల్లా సత్యం నాయుడు, పెంకి గౌరీశ్వరరావు, తెంటు కమలనాయుడు, శిమ్మ జగన్నాదం, పొట్నూరు సోమశేఖర్, యాగాటి భాను, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ కులాల సంక్షేమ సేవా సంఘం రాష్ట్రస్థాయి సమావేశం

## ముఖ్య అతిథిగా పాల్గొన్న కొణతాల శ్రీనివాస్



**విశాఖపట్నం (విజయభాను న్యూస్):** ఆద్రప్రదేశ్ వెనుకబడిన కులాల సంక్షేమ సేవా సంఘం రాష్ట్రస్థాయి సమావేశం సంఘం కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు కొణతాల శ్రీనివాస్ అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో గత సమావేశంలో తెలియజేసిన విధంగా ఉత్తరాంధ్ర సంబంధించి రాష్ట్రస్థాయి కమిటీ సభ్యులను నియమించడం జరిగింది అధ్యక్షులుగా కొణతాల శ్రీనివాస్ (విశాఖపట్నం) గారు సలహా కమిటీ చైర్మన్గా రిటైర్డ్ జడ్జ్ 1బి రామారావు (శ్రీకాకుళం) రాష్ట్ర అధికార ప్రతినిధిగా1 బమ్మిడి గంగాధర్ (శ్రీకాకుళం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా 1ఎన్ రామకృష్ణ నాయుడు (శ్రీకాకుళం) రాష్ట్ర కోశాధికారిగా 1ఎం ఉమామహేశ్వర (విశాఖపట్నం) రాష్ట్ర ఉపాధ్యక్షులుగా1 ఆలేటి హేమలత మాజీ కార్పొరేటర్ (విశాఖ పట్నం) 2సిహెచ్ వెంకటేశ్వరరావు (విశాఖపట్నం) 3సనపల అన్నాజీ రావు (శ్రీకాకుళం) 4జి అప్పలనాయుడు (విజయనగరం) 5ఎం ఎల్లారావు (అనకాపల్లి జిల్లా) అదనపు ప్రధాన కార్యదర్శులుగా1 కోటా రమేష్ ( విశాఖపట్నం)2 కె మధుసూదన్ ( విజయనగరం) 3రాఘవ కుమార్ మన్యం జిల్లా) 4జి వెంకట్రావు గారు (విజయనగరం) కార్యదర్శులుగా 1కొప్పుల రామ కుమార్ (విశాఖపట్నం) 2సన్యాసి నాయుడు (విశాఖపట్నం)3 జే భాస్కర్ (మన్యం జిల్లా)4 కే అప్పల నరసమ్మ (విశాఖపట్నం) సహాయ కార్యదర్శులుగా 1కొయ్య రామకృష్ణ( విశాఖపట్నం)2 ఏ అప్పలరాజు (అనకాపల్లి)3 శ్రీనివాస్( శ్రీకాకుళం)4 ఎస్ కృష్ణారావు (విజయనగరం)5 అప్పన్న( అల్లూరి జిల్లా) నిర్వహణ కార్యదర్శులుగా 1కొణతాల రాధా (విశాఖపట్నం)2 వి అక్కు నాయుడు (విశాఖపట్నం)3 ఎస్ దిలీప్ కుమార్ (విజయనగరం)4 బి త్రినాథ్ (విశాఖపట్నం)5 డి రాందేవ్ (విశాఖపట్నం)6 పి సూర్యనారాయణ మూర్తి (అల్లూరి జిల్లా) సహాయక కోశాధికారి1 కే కాత్యాయని (విశాఖపట్నం) సలహా కమిటీ సభ్యులుగా 1వజ్ఝర్తి శ్రీనివాస్ సీనియర్ న్యాయవాది 2ఆర్ వి గోవిందరావు నాయుడు 3 జి. సుబ్బారావు రాష్ట్ర కోరి కమిటీ సభ్యులుగా 1బి రామారావు 2కొణతాల శ్రీనివాస్3 ఆలేటి హేమలత 4 సిహెచ్ వెంకటేశ్వరరావు 5 ఎన్.రామకృష్ణ నాయుడు 6 సనపల అన్నాజీ రావు7 కొప్పుల రామ్ కుమార్ 8 పి రామకృష్ణ 9 జి వెంకట్రావు 10 కోటా రమేష్ 11 ఎం ఉమామహేశ్వరరావు 12 ఆర్ వి గోవిందరావు ఉత్తరాంధ్ర ఆరు జిల్లాలకు సంబంధించి సంఘం సభ్యులందరూ జిల్లాల ప్రాతిపదిక ప్రకారం నియమించడం జరిగింది.

వీరందరూ రెండు సంవత్సరాల కాల పరిమితితో సంఘం మరింత ముందుకు తీసుకువెళ్తామని అనుక్షణం బీసీల అభివృద్ధికి ఆంధ్రప్రదేశ్లో ఏ బీసీ కి అన్యాయం జరగకుండా మా యొక్క ఈ బీసీ సంక్షేమ సేవా సంఘం కృషి చేస్తుందని త్వరలోనే బీసీ మహాగర్జన నిర్వహిస్తామని సంఘం రాష్ట్ర కోర్ కమిటీ పర్యవేక్షణలో పనిచేస్తుందని రాష్ట్ర అధ్యక్షులు కొణతాల శ్రీనివాస్ తెలియజేశారు.

అదే విధంగా త్వరలోనే జిల్లాల వారీగా కమిటీని కూడా ఏర్పాటు చేస్తామని తెలియజేశారు.

# నారాలోకేష్ యువగళం కు మద్దతుగా పాదయాత్ర



గాజువాక (విజయభాను న్యూస్) : తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 100 రోజులు పూర్తి అయిన సందర్భంగా గాజువాక మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో తెదేపా శ్రేణులు, అభిమానులతో సోమవారం సాయం త్రం పాతగాజువాక కుంచిమాంభ ఆలయం నుంచి కొత్త గాజువాక, పెదగంట్యాడ ,నడుపూరు మీదుగా గాజువాక తెదేపా కార్యాలయం వరకు 7కిలోమీటర్లు సైకో పోవాలి.. ..సైకిల్ పాలన రావాలి అంటూ నినాదాలు చేస్తూ పాదయాత్రను దిగ్విజయంగా చేపట్టారు. ముందుగా కుంచమాంబ ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరరావు మాట్లాడుతూ వైకాపా అరాచక పాలనకు ప్రజలు చరమగీతం పడే రోజు ఆసన్నమైందని అన్నారు. నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు కు మద్దతుగా ఈ పాదయాత్ర చేపట్టినట్లు తెలిపారు. 100 రోజులలో 1250 కిలో మీటర్లు పాదయాత్ర నారాలోకేష్ పూర్తి చేయడం ఆనందంగా ఉందని తెదేపా శ్రేణులలో జోష్ నింపిందని అన్నారు. మిగిలిన పాదయాత్ర దిగ్విజయంగా పూర్తి చేసేందుకు భగవంతుడు నారాలోకేష్ కు శక్తిని ప్రసాదించాలని ప్రార్థించారు. యువగళం పాదయాత్రకు ప్రజలనుంచి విశేష స్పందన వస్తుందని ఆనందం వ్యక్తం చేస్తూ నారా లోకేష్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కార్పొరేటర్లు పల్లా శ్రీనివాసరావు, గంధం శ్రీనివాసరావు, బోండా జగన్, తెదేపా నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన గాత్ర కచేరీ

**విజయనగరం :** హనుమత్ సందర్భంగా పట్టణంలోని కుసుమ గుడి వీధి శ్రీరామా యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అభయాంజనేయ దేవాలయం ప్రాంగణంలో నిర్వహించిన గాత్ర కచేరి ఆహూతులను అలరించింది. విజయనగరానికి చెందిన సప్త స్వరాలయం వారిచే నిర్వహించబడిన శాస్త్రీయ సంగీత గాత్ర కచేరి శ్రోతలను ఎంతగానో ఆకట్టుకుంది. తమ్మిన రవికుమార్ వయోలిన్, సాహితీప్రియ మృదంగ సహకారంతో షణ్ముఖ ప్రియ ఆలపించిన కీర్తనలు ఆకట్టుకున్నాయి. శ్రీ రాగంలో ఎందరో మహానుభావులు ధన్యాసి రాగంలో సంగీత జ్ఞానం సిద్ధి వినాయక వేదములే నీ నివాసము వంటి అన్నమాచార్య కీర్తనలు ఎంతగానో అల రించాయి. ప్రదర్శన అనంతరం కళాకారులను శ్రీ రామా యువజన సంఘం సభ్యులు సత్కరించారు. అనంతరం జరిగిన కార్యక్రమాల్లో సత్యసాయి సేవా సమితి బాలవికాస కేంద్రం చిన్నారులు భక్తి గీతాలతో ఆకట్టుకోగా పట్టణానికి చెందిన రాజేష్ జ్యోషి హనుమాన్ చాలీసా వినిపించారు.

## జూనియర్ కళాశాల ప్రభుత్వ స్థలం ఆక్రమిస్తున్న విజ్ఞాన భారతి పాఠశాల యజమాన్యం

### కాంట్రాక్ట్ అప్పలరాము పై చర్యలు తీసుకోవాలి - గిరిజన సంఘం డిమాండ్

అరకులోయ (విజయభాను న్యూస్) ప్రభుత్వ స్థలం కాపాడాలని గిరిజన సంఘం మండల కార్యదర్శి పాంగి. రామన్న, కె.రామ రావుమహిళ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షురాలు వివి. జయ. జనసేన నాయకులు శ్రీరామ్. సోమవారం డిమాండ్ చేశారు . అరకువెల్లి మండలం పాత పోస్ట్ ఆఫీస్ వైపు నుండి కళాశాల కు వెళ్ళె దారిని విజ్ఞాన భారతి పాఠశాల యజమాన్యం కాంట్రాక్టు అప్పల రాము కలిసి ప్రభుత్వ భూమిని ఈనెల 14వతేదీ రాత్రి 7 గంటల సమయంలో జెసిబి తో అక్రమంగా తవ్వడం వలన అరకు వెళ్లి టౌన్ పోస్టల్ కాలనీ హౌసింగ్ కాలనీ కు అందించవలసిన పబ్లిక్ కొలై గొట్టలు పూర్తిగా దెబ్బతిన్నాయి దాని కారణంగా ఆ వీధిలో చుక్క నీరు లేకుండా తీవ్ర ఇబ్బంది పడ్డారు. టౌన్ లో ఏ నిర్మాణం చేపట్టిన ఆయా పరిధిలో ఉన్న ప్రజాప్రతినిధులకు అధికారులకు తెలియకుండా అక్రమంగా నిర్మాణాలు చేపట్టడం సరైనది కాదు. అక్రమ నిర్మాణాలు చేసి ప్రజలకు ఇబ్బంది పెట్టే కాంటాక్ట్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం.అన్నారు ఇప్పటివరకు విజ్ఞాన భారతి పాఠశాల యాజమాన్యం ఆక్రమించిన జూనియర్ కళాశాల స్థలం లో తీసిన పునాదులు వెంటనే మూసివేసి జూనియర్ కళాశాల కూచిందిన స్థలం గురికాకుండా తక్షణమే జూనియర్ కళాశాల ప్రహారి గోడ నిర్మాణం పనులు వెంటనే చేపట్టాలని గిరిజన సంఘం నాయకులు పాంగి. రామన్న బీ గిరిజన మహిళా సంఘం జిల్లా గౌరవ అధ్యక్షురాలు వివి.జయ.కె. రామారావు జనసేన నాయకులు మాదల. శ్రీరామ్ డిమాండ్ చేయడం జరిగిందనారు

## నారా లోకేష్ పాదయాత్రకు వందరోజులు పూర్తి

### వేములవలస ఉపసర్పంచ్ కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్



ఆనందపురం, విజయభాను న్యూస్ : తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ ప్రారంభించిన యువ గళం పాదయాత్ర వందరోజులు పూర్తి చేసుకుని విజయం వైపు ప్రయాణిస్తోందని ఆనందపురం మండలం వేములవలస ఉప సర్పంచ్ కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ అన్నారు. యువగళం పాద యాత్ర ప్రారంభించి వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆనందపురం మండలం వేములవలస ఉపసర్పంచ్ కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ నారా లోకేష్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రాష్ట్రంలో ప్రస్తుతం జరుగు తున్న ప్రజా కంటక పాలన కు వ్యతిరేకంగా నారా లోకేష్ ప్రారంభించిన బృహత్తర కార్యక్రమం యువగళం ద్వారా ప్రజలకు ప్రస్తుత ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తెలియజేస్తూ పాదయాత్రను కొన సాగిస్తు న్నారన్నారు. వంద రోజుల క్రితం సాధారణంగా ప్రారంభమైన ఈ పాద యాత్ర నేటికీ ఒక ప్రభం జనంలా తయారైం దన్నారు. యువగళం ద్వారా ప్రజల్లో వస్తున్న స్పందనకు వైకాపా నేతలకు చెమటలు పడు తున్నాయని నవీన్ జ్ఞానే శ్వర్ తెలిపారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయదుందిభి మోయిం చడం తధ్యమని ఆయన జోష్యం చెప్పారు.

ఇప్పటికే ఉత్త రాంధ్రలో మాజీ మంత్రి, ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సారధ్యంలో పార్టీ కొత్త పుంతలు తొక్కుతోందని తెలిపారు.

గంటా శ్రీనివాస రావు గతంలో చేసిన అభివృద్ధి కార్య క్రమాల ద్వారా మళ్లీ ఉత్తరాంధ్రలో తెలుగుదేశం పార్టీ అన్ని స్థానాలు కైవసం చేసు కోవడం తధ్యమని కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ తెలిపారు.

## బోయిమాంబ అమ్మవారి

# గుడి నిర్మాణానికి శంకుస్థాపన




పరవాడ (విజయభాను న్యూస్) – అనకాపల్లి జిల్లా పరవాడ మండలం పి బోనంగి పంచాయితీ శివారు వి ఎల్ ఎం పురం గ్రామంలో కొలువైయున్న శ్రీశ్రీశ్రీ బోయి మాంబ అమ్మవారి ఆలయం పురాతనమైన ఆలయం కావడంతో ప్రమాదం జరుగుతుందనే భావనతో వేద పండితులు శ్రీ రామాచార్యులు సలహాలు సూచనలతో పాత ఆలయాన్ని తీసి అదే ప్రదేశంలో కొత్త ఆలయం నిర్మాణం కొరకై గ్రామస్తులు ఏకాభిప్రాయంతో పునర్నిర్మాణం నకు సంకల్పించడం జరిగింది.. ఆదివారం ఉదయం 9.15 గంటలకు శంకుస్థాపన కార్యక్రమం జరిగింది.. పి బోనంగి సర్పంచ్ బండారు కల్పన రాజశేఖర్ దంపతుల చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.. అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీ బోయమాంబ అమ్మవారి గుడి నిర్మాణానికి ముందుగా ముందుకొచ్చి మేమున్నాము అని నిలబడి మొదటి నుండి అన్ని కార్యక్రమాలకు ముందుండి నడిపిస్తున్న టువంటి బండారు చిన్నారావు (బస్ )మరియు బండారుబోయన్న( బుజ్జి) (కాంట్రాక్టర్)ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ డెక్క శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ రాయ వరపు దేవుడు దంపతులు, బండారు అప్పారావు (స్టీల్ ప్లాంట్) దంపతులు మరియు గ్రామ ప్రజలు భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు..

## జన్మదినోత్సవ వేడుకల్లో పలువురు నాయకులు



పరవాడ : అనకాపల్లి జిల్లా కొప్పాక రజక సంఘం ప్రెసి డెంట్ మునగపాక ముగ్గురు మూర్తి వాళ్ల ప్రథమ పుత్రుడు కుశాంత్ బర్తడే కి విచ్చేసిన విశాఖ జిల్లా అనకాపల్లి జిల్లా రజక సంఘం నాయకులు మరియు సరి జిల్లా రజక సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ.. శ్రీనివాస్ తదితరులు పాల్గొని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియపరిచారు..లిజన్మదినోత్సవ వేడుకల్లో పలువురు నాయకులులి పరవాడ:-అనకాపల్లి జిల్లా కొప్పాక రజక సంఘం ప్రెసిడెంట్ మునగపాక ముగ్గురు మూర్తి వాళ్ల ప్రథమ పుత్రుడు కుశాంత్ బర్తడే కి విచ్చేసిన విశాఖ జిల్లా అనకాపల్లి జిల్లా రజక సంఘం నాయకులు మరియు సరి జిల్లా రజక సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ.. శ్రీనివాస్ తదితరులు పాల్గొని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియపరిచారు..

# కివర్ల పంచాయతీలో జోరుగా సాగుతున్న ఉపాధి పనులు

## పని ప్రదేశంలో నీడ, నీరు ఏర్పాటు చేయాలి :- గిరిజన ఉపాధి కూలీలు

## సుస్థిర ఆస్తులు, వలసల నివారణయే ఉపాధి హామీ లక్ష్యం :నీడ్స్ సంస్థ రాష్ట్ర కన్వీనర్ ఆర్.లక్ష్మణ్



అల్లూరు జిల్లా, అనంతగిరి విజయభాను న్యూస్ : మండలంలోని కివర్ల గ్రామ పంచాయతీ పరిధిలోని మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సంబందించిన పనులు జోరుగా జరుగుతున్నాయి. మండలంలోని జాబ్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి ఈ పథకం ద్వారా ఈ ఏడాది వంద రోజులు పని దినాలు ప్రభుత్వం కల్పించటంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని ఉపాధి హామీ ఏపిఓ అర్జున్ తెలిపారు. అలాగే సోమవారం నాడు కివర్ల పంచాయతీ పరిధిలో గల టెంకల వలస గ్రామానికి చెందిన జన్ని కొండబాబు కు సంబందించి రోడ్డుకు అనుకోని ఉన్న పొలంలో గిరిజన ఉపాధి వేతనదారులు భూమి చదును పనులు చేస్తుండగా నీడ్స్ సంస్థ రాష్ట్ర అధ్యక్షులు,సిసిఆర్ జిల్లా సెక్రటరీ, జై భారత్ ఎస్టీ పోరాట వేదిక రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్.లక్ష్మణ్ పని ప్రదేశంలో సందర్శించి కూలీల సమస్యలు, ఇబ్బందులను అడిగి తెలుసు కున్నారు.అనంతరం ఉపాధి కూలీలతో మాట్లాడుతూ పట్టణ ప్రాంతాలకు వలసల ద్వారా కూలీ పనులకు వెళ్లకుండా సొంత గ్రామంలో ఉపాధి హామీ పథకం ద్వారా వంద రోజులు పనిని అందరూ సద్వినియోగం చేసుకొని తద్వారా గ్రామాల్లో స్థిర ఆస్తులు పెంచుకుంటూ, భూగర్భ జలాలు పెంపోదిం చేదుకు ఈ పథకం ఎంతగానో దోహదపడుతుందని ఉపాధి హామీ పథకాన్ని గిరిజన రైతులు అందరూ సద్విని యోగం కోవాలని తెలియజేశారు. ఈ సందర్బంగా ఉపాధి వేతనదారులు మాట్లాడుతూ... ఇప్పటికే నాలుగు వరాలు పని చేశామని వారానికి ఒకొక్కరికి పదిహేను వందలు పైబడి వేతనాలు తమ,తమ ఖాతాలలో జమ అయ్యాయని ఆనందం వ్యక్తం చేశారు, అలాగే ఎండ చాలా ఎక్కువగా వుందని నీడ, మంచినీళ్ల ఏర్పాటు చేయాలనీ,గునపం, పారలు అందించాలని వారు ఈ సందర్బంగా సంబందింత సిబ్బంది కోరారు.

# 42వ రోజుకు చేరిన పవనన్న ప్రజా బాట



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : దక్షిణ నియోజకవర్గ జనసేన నాయకులు, 32 వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నపవనన్న ప్రజా బాట కార్యక్రమం 42 వ రోజుకు చేరుకుంది.దక్షిణ నియోజకవర్గంలో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నారు.వెళ్లిన ప్రతిచోట ప్రజలు సాదరంగా స్వాగతం పలుకుతున్నారు.41 వ వార్డు మరియు 39 వ వార్డు లో 42వ రోజు పవనన్న ప్రజా బాట లో భాగంగా ఇద్దరు వధువులకు మామిడి దేవికి మరియు వారణాసి ప్రవళిక కి పట్టుచీర, బంగారు తాళిబొట్టు, పసుపు, కుంకుమ అందజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ కందుల నాగరాజు మాట్లాడుతూప్రజలకు ఎప్పుడు ఏ అవసరం వచ్చినా తను వారికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు.దక్షిణ నియోజకవర్గంలో తాను చేపడుతున్న ప్రతి కార్యక్రమానికి ప్రజల నుంచి వస్తున్న విశేష స్పందన పట్ల హర్షం వ్యక్తం చేశారు.ప్రజలు మంచి కోరి తాను చేస్తున్న ప్రతి కార్యక్రమం విజయవంతం కావడం ఆనందంగా ఉందన్నారు.తను ప్రజల మనిషినని,ప్రజల పక్షానే ఎప్పుడు ఉంటానని చెప్పారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు వీరేంద్ర,రఘు, ప్రణీత్, తెలుగు అర్జున,ఆంటోనీ శేఖర్,ప్రసాద్, అనిల్,తెలుగు లక్ష్మీ , కుమారి, దుర్గ,అప్పారావు, వరద శ్రీను, కేదార్నాధ్, బదిరీనాథ్, గాజుల శ్రీను, రామారావు, రాజు, లలిత, మంగ తదితరులు పాల్గొన్నారు.

# కాఫీ మ్యూజియాన్ని సందర్శించిన రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ కుంభా రవిబాబు



అరకులోయ, విజయభాను న్యూస్ : రాష్ట్ర ఎస్టి కమిషన్ చైర్మన్ గవర్నర్ కోట ఎమ్మెల్సీ అభ్యర్థి డా.కుంభా.రవిబాబు అరకులోయ పాడేరులో పర్యటించారు.అనంతరం అరకులోయ చేరుకొని కాఫీ మ్యూజియాన్ని సందర్శించారు. ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ ప్రమాణాలకు దీటుగా అరకు లోయలో కాఫీ తయారు చేస్తున్నారని చాలా ఆనందయకమని సంతృప్తి వ్యక్తం చేశారు.అనంతరం కాఫీ ఎగుమతిలో ఐదవ స్థానంలో ఉన్న టర్కీ కాఫీ తయారుచేసే విధానాన్ని పరిశీలించి అరకులోయలో టర్కీ కాఫీ తయారు చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు.ఇందులో కమిషన్ చైర్మన్ వెంటా ఎస్టి కమిషన్ మెంబర్ రామలక్ష్మి వైసీపీ సీనియర్ నేతలు చిన్నారావు భాస్కరరావు కొండలరావు ప్రకాష్ విజయ్ కుమార్ సుందర్రావు బికే.నాయుడు పరశురాం మాజీ ఎంఈఓ త్రినాధరావు స్టేట్ బ్యాంకు ఉద్యోగి అరుణ్ ఓఎస్డి హరికృష్ణ తదితరులున్నారు.

# కాటన్ దొరను క్షీరం, ధాన్యంతో అభిషేకించిన రైతులు



**కడియం (తూర్పు గోదావరి) విజయభాను న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా కడియం మండలం దుళ్ల గ్రామంలో అపర భగీరధుడు సర్ ఆర్థర్ కాటన్ జయంతి వేడుకలు సోమ వారం వైభవంగా జరిగాయి. కాటన్ దొర భక్తుడు, ప్రముఖ రైతు సత్తి భాస్కర్ రెడ్డి (కందరెడ్డి) ప్రతి ఏటా కాటన్ జయంతి వేడుకలను ఒక ఉత్సవంలా జరుపుతారు. ఈ ఏడాది కూడా కందరెడ్డి గ్రామంలోని వేదపండితులను పిలిచి పూజలు జరిపించారు .తన ఇంటి ముందు నెలకొల్పిన నిలువెత్తు విగ్రహానికి ధాన్యం, క్షీరం, నదీజలాలతో అభిషేకించారు. అలానే పట్టు వస్త్రాలను సమర్పించారు.

# జోన్ -5 జీవీఎంసీ క్రీడామైదానం అభివృద్ధి పేరుతో అక్రమ వసూళ్లు

## - జోన్ -5 జీవీఎంసీ క్రీడామైదానం అభివృద్ధి పేరుతో అక్రమ వసూళ్లు

## -నైస్ వాకర్స్ క్లబ్ ప్రతినిధుల నిర్వాహకం -పట్టించుకోని జీవీఎంసీ సిబ్బంది




ములగాడ (విజయభాను న్యూస్): జోన్ -5 పారిశ్రామిక ప్రాంతం జీవీఎంసీ గుల్లల పాలెం క్రీడామైదానం అభివృద్ధి పేరుతో నైస్ వాకర్స్ క్లబ్ ప్రతినిధులు అక్రమ వసూళ్లకు తెరలేపారు. దీనిని తక్షణమే ఆపాలని, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు క్రీడాకారులు, వాకర్స్ ,స్థానికులు డిమాండ్ చేస్తు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ దందా పై ఎం ఐ జి కాలనీ కిచెందిన సత్యాల శ్రీనివాసరావు సోమవారం స్పందన కార్యక్రమంలో భాగంగా జీవీఎంసీ అధికారులకు ఫిర్యాదు చేసారు. గ్రౌండ్ చుట్టుప్రక్కన ఉన్న చిన్న చిన్న బడ్డీలు,దుకాణాల నిర్వాహకుల వద్ద , క్రీడమైదానంలో వివిధ క్రీడలలో శిక్షణ ఇస్తున్న శిక్షకుల వద్ద, కొంతమంది క్రీడాకారుల వద్ద నెలకు 500 చొప్పున నెలకు సుమారు 30వేలు వరకు గత ఏడాది నుంచి వసూలుకు పాల్పడి నైస్ వాకర్స్ క్లబ్ ప్రతినిధులు మింగేస్తున్నారని మండిపడ్డారు. అంతే కాకుండా గ్రౌండ్ లోపల ఇష్టమొచ్చినట్లు గొయ్యిలు పెట్టి బూడిదతో నింపి షటిల్,బ్యాట్మెంట్ క్రీడలు ఆదుకోవడానికి తయారు చేసారని, దీనివలన గ్రౌండ్లో నడకదారులకు, మిగిలిన క్రీడాకారులకు ఇబ్బంది కల్గు తుందని, ముఖ్యంగా గాలికి దుమ్ము ధూళి పైకి లేవడంతో ఊపిరి పీల్చుకొనేందుకు ఇబ్బంది పడవలసి వస్తుందని తెలిపారు. ఆరోగ్యం కోసం నడవడానికి వస్తే అనారోగ్యపాలవుతున్నట్లు తెలిపారు. అంతే కాకుండా స్థానిక కార్పొరేటర్ గ్రౌండ్ ను గుప్పెట్లో పెట్టుకొని, కొంత మందికే పరిమితి చేస్తూ అజమాయిషీ చేస్తున్నట్లు ఆరోపించారు. మైదానంలో శుభ్రత,తదితర పనులకు కార్పొరేటర్ హోదాలో జీవీఎంసీ సిబ్బందినే వినియోగిస్తున్నారని, లక్షలలో వసూళ్ళు చేసున్న అక్రమ వసూళ్లను మాత్రం పక్కదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. తక్షణమే ఈ అక్రమ వసూళ్లకు తెర దించాలని కోరుతూ జీవీఎంసీ కమీషనర్ కు ఫిర్యాదు చేసినట్లు మీడియాకు సత్యాల శ్రీనివాసరావు తెలిపారు. అధికారులు తక్షణమే స్పందించాలని లేని యెడల రాష్ట్ర క్రీడల శాఖా మంత్రికి ఫిర్యాదు చేస్తానని హెచ్చరించారు.

ఇదిలా ఉండగా నైస్ వాకర్స్ క్లబ్ గౌరవ అధ్యక్షులుగా ఇటీవల పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నాడనే ఆరోపణలతో సస్పెన్షన్ కు గురైన వైకాపా 60వ వార్డ్ కార్పొరేటర్ పి వి సురేష్ కాగా, అనుచరుడు రాయపు అనీల్ కుమార్ ఆర్గనైజింగ్ ప్రెసిడెంట్ కావడం విశేషం.

# యువగళంకు సంఘీభావంగా పాదయాత్ర



పరవాడ, విజయభాను న్యూస్ : టీడీపీ జాతీయ ప్రచార కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు లోని వెన్నెల పాలెం నుండి పరవాడలోని ఎన్టీఆర్ విగ్రహం వరకు పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి బండారు సత్యారాయణమూర్తి, మాజీ జెడ్పీటిసి సభ్యులు పైలా జగన్నాథరావు, టిడిపి ఇన్చార్జ్ బండారు అప్పల నాయుడు, మాజీ ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు, ఆర్. గోపాలకృష్ణ ,వియ్యపు చిన్న, కొండలరావు, అట్ట సన్యాసప్పారావు ,బొండా తాతారావు, బొండా సన్నిబాబు, కొండ్రపుశ్రీరామ్ మూర్తి,పైలా చిన ఆక్కు నాయుడు, లోకి రెడ్డి అభిటీడీపీ వర్ధిల్లాలని, చంద్రబాబు వర్ధిల్లాలని అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# గాయత్రి కళాశాలను సందర్శించిన నాక్ బృందం



శ్రీకాకుళం : గురజాడ విద్యా సంస్థల అనుబంధ సంస్థ గాయత్రీ కాలేజీ ఆఫ్ సైన్స్ అండ్ మేనేజిమెంట్ కళాశాలను బెంగుళూరు నాక్ బృందం సోమవారం సందర్శించింది. ఈ బృందంలో కేరళలోని కాలడి శంకరాచార్య సంసృత విశ్వ విద్యాలయం పూర్వపు ఉప కులపతి ఆచార్య డా. మోనిప్పల్లిల్ చంద్రశేఖర నాయర్ దిలీప్ కుమార్ చైర్ పర్సన్ గా, చెన్నైలోని అన్నామలై విశ్వవిద్యాలయం పూర్వపు ఆచార్యులు, విభాగాధిపతి డా. సుందరమూర్తి పెరుమాళ్ కో ఆర్డినేటర్ గా, సభ్యులుగా మంగళూరు కు సెయింట్ అలోయిసిస్ కళాశాల (అటానమస్) ప్రధానోపాధ్యాయులు, డా. ప్రవీణ్ మారిట్స్ ఎస్.జె వ్యవహరిస్తున్నారు. ఈ బృందం నేడు, రేపు కళాశాల వివిధ విభాగాలను తనిఖీ చేస్తారని, ప్రిన్సిపాల్ డా. పూలఖండం శ్రీనివాస్ రావు తెలిపారు. బృందం ఎన్.సి.సి కేడెట్స్ తో గౌరవ వందనము అందుకున్నారు. అనంతరం కళాశాల యాజమాన్యం, వివిధ విభాగాల విభాగాధిపతులు స్వాగతం పలికి సమావేశమయ్యారు.


ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల అధినేత డా. జివి. స్వామి నాయుడు, డైరెక్టర్ సంయుక్త రంగారావు, కళాశాల ప్రిన్సిపాల్ డా. పూలఖండం శ్రీనివాస రావు, ఎన్.సి.సి ఆఫీసర్ వంగ మహేష్, జగదీశ్, కె. వి. వి. సత్య నారాయణ, వివిధ విభాగాల అధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ కాఫీకి గిరాకీ



విశాఖపట్నం, విజయభాను న్యూస్ : అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు గిరిజన ప్రాంతంలో పండిస్తోన్న కాఫీకి అంతర్జాతీయ మార్కెట్లో గిరాకీ పెరుగుతోంది. ఈ నేపథ్యంలో గిరిజనుల నుంచి సేకరించే కాఫీ పరిమాణం పెంచాలనే, దానికయ్యే ప్రాసెసింగ్ ఖర్చును తగ్గించుకోవాలనే యోచనలో గిరిజన సహకార సంస్థ (జిసిసి) ఉంది. పాడేరు ఏజెన్సీలో గిరిజన రైతులు పండిస్తున్న కాఫీని భవిష్యత్తులో ఎక్కువ మొత్తంలో సేకరించేందుకు ప్రణాళికలు రూపొందించింది. గతేడాది (2022-23) ప్రయివేటు వ్యాపారుల కంటే ఎక్కువ ధర చెల్లించింది. ఎక్కువ పరిమాణంలో కాఫీని కొనుగోలు చేసింది. మంచి ఫలితాలు సాధించింది. 2021-22 ఆర్థిక సంవత్సరంలో 150 టన్నుల కాఫీని సేకరించిన జిసిసి 2022-23 ఆర్థిక సంవత్సరంలో రూ.20 కోట్ల విలువైన వెయ్యి టన్నులు కొనుగోలు చేసింది. అంతర్జాతీయ మార్కెట్లో పాడేరు ఏజెన్సీలోని ఆర్గానిక్ కాఫీకి మంచి డిమాండ్ ఉంది. దీంతో, గిరిజనులకు చెల్లించే ధర పెంచి కొనుగోలు చేసినా, జిసిసి ఆర్థిక పరి స్థితి ఆశాజనకంగానే ఉంది. గత ఏడాది పార్చు మెంట్ కాఫీ కిలోకు రూ.285, చెర్రీ కాఫీ కిలోకు రూ.145 చొప్పున చెల్లించింది. రూ.20 కోట్ల టర్నోవర్‌తో సాధించిన కోటిన్నర లాభంలో రూ.50 లక్షలు వరకు సిఎస్ఆర్ కింద కాఫీ గింజలు ఆరబెట్టుకోవడానికి టార్పాలిన్లను గిరిజనులకు అందజేయాలని ఆలోచిస్తోంది.

# గుండె కవాటాల్లో సమస్యలకు చెక్



గుండె నిర్మాణంలో అనేక సున్నిత నాళాలుంటాయి. వీటిలో రక్తాన్ని సక్రమ దశలో సరఫరా చేయడా నికి వాల్వ్‌ల పాత్ర ముఖ్యమైంది. ఈ కవాటాలలో ఏర్ప డిన కొన్ని అవాంతరాల వల్ల గుండె పనితీరు దెబ్బ తింటుంది. ప్రస్తుతం అందుబాటులోకి వచ్చిన చికిత్సా విధానాల ద్వారా, ఈ సమస్యలను తగ్గించవచ్చని చెబు తున్నారు వైద్యులు. గుండెలో నాలుగు కవాటాలుంటాయి. అవి ట్రైకస్పిడ్, పల్మనరీ, మైట్రల్, ఆయోర్టిక్. ఆ నాలుగు వాల్వ్‌ల్లోనూ ప్రధానంగా రెండు రకాల సమస్యలు రావచ్చు. వాల్వ్ సన్నబడటం, లీక్ కావడం.

**కారణాలు:**

కవాటాల్లో సమస్యలు రావడానికి పలు కారణాలున్నాయి. వీటిలో వాల్వ్‌లో కొన్ని ఇన్ఫెక్షన్స్, రుమాటిక్ హార్ట్ డిసీజెస్‌ను ప్రధానంగా చెప్పుకోవచ్చు. మరికొందరిలో ఇవి పుట్టుకతోనే రావచ్చు.

**లక్షణాలు:**

గుండెలో సమస్యల వల్ల ఆయాసం, పొడి దగ్గు, పడుకుంటే ఆయాసం వల్ల నిద్రనుంచి లేవాల్సి రావడం, గుండె దడ, బలహీనంగా అయిపోవడం, ఒక్కో సారి గుండెనొప్పి కూడా రావచ్చు. ఈ సాధారణ లక్ష ణాలతో పాటు కొందరిలో సమస్య వచ్చిన వాల్వ్‌ను బట్టి నిర్దిష్టంగానూ కొన్ని లక్షణాలు కనిపించవచ్చు. ట్రైకస్పిడ్ వాల్వ్ లీక్ కావడం వల్ల కాళ్లలో వాపు కనిపిస్తుంది. మెట్ర ల్ వాల్వ్ సన్నవైతే రక్తపు వాంతులు కావచ్చు. అయోర్టిక్ వాల్వ్ కుంచించుకుపోతే స్పృహ తప్పవచ్చు.

**పరీక్షలు:**

గుండె పరీక్షల్లో ట్రాన్స్ ఈపోఫీజియల్ కార్డి యోగ్రామ్ ఒక వరంగా చెప్పవచ్చు. ఇప్పుడు ట్రాన్స్ ఈసోఫీజియల్ ఎకో కార్డియోగ్రామ్ అనే పరీక్ష వల్ల గుం డెను మరింత స్పష్టంగా చూడటానికి అవకాశం ఉంది కాబట్టి నిర్దిష్టంగా సమస్య ఒక్కచోటే ఉంటే మొత్తం వాల్వ్‌ను మార్చవచ్చు.

**చికిత్స ఇలా :**

వాల్వ్ సమస్యలను కొంతవరకు మందులతో చికిత్స చేయవచ్చు. మందులతో చికిత్స సాధ్యం కాకపోతే రోగి పరిస్థితిని బట్టి సర్జరీ అవసరం అవుతుంది. మైట్రల్ వాల్వ్ సన్నగా మారిన రోగుల్లో బెలూన్ వాల్విలో ప్లాస్టీ అనే చికిత్స ద్వారా సన్నబడ్డ వాల్వ్ ను తిరిగి తెరవవచ్చు. అయితే మిగతా వాల్వు సన్నగా మారినా, లీక్ అవుతున్న సందర్భాల్లో ఈ వాల్విలోప్లాసీ ప్రక్రియ సాధ్యంకాదు. అలాంటప్పుడు వాల్వ్ రీప్లేస్ మెంట్ అన్నదే పరిష్కారం. వాల్వ్‌ను రీ-ప్లేస్ చేసే క్రమం లో రెండు రకాల వాల్వ్‌లను ఉపయోగించవచ్చు. వాటిలో 1. మెటల్ వాల్వ్ 2. టిష్యూ వాల్వ్ - మెకానికల్ వాల్వ్ (మెటల్‌వాల్వ్)ను ఉపయోగించి నప్పుడు ఒక ఇబ్బంది ఉంది. ఈ చికిత్స చేయించుకున్న రోగులు జీవితాంతం రక్తాన్ని పలుచబరిచే మందు ఎసి ట్రోమ్ వాడాల్సి ఉంటుంది. ఇక టిష్యూ వాల్వు అన్నవి ఇతర జంతువుల కండరాలతో చేసినవి. ఈ టిష్యూ వాల్వ్‌ను వాడిన వాళ్లలో రక్తాన్ని పలుచబర్చే మందు ఎసిట్రోమ్ ఇవ్వాల్సిన అవసరం లేదు.

**వాల్వ్‌కు ప్రత్యేక చికిత్స విధానాలు:**

ప్రస్తుతం వాల్వ్ లకు వచ్చే సమస్యలకు సర్జరీ కంటే వాల్వ్‌ను రిపేర్ చేయ డానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నారు. వాల్వ్‌ను రీప్లేస్ చేయడం కంటే ఉన్న వాల్వ్ మెరుగైనది కావడం వల్ల ఇప్పుడు వైద్య నిపుణులు రిపేర్‌కు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారు. పైగా ఉన్న వాల్వ్‌ను రిపేర్ చేసిన సందర్భాల్లో జీవితాంతం వాడాల్సిన ఎసిట్రోమ్ ఇవ్వాల్సిన అవసరం లేదు. కాబట్టే ఇప్పుడు ఉన్న వాల్వ్‌ను ప్రత్యేకంగా మైట్రల్, ట్రైకస్పిడ్ వాల్వు అయితే రిపేర్ చేయడానికి ప్రాధా న్యం ఇస్తున్నారు.

## 512 మంది ఉద్యోగులను తొలగించనున్న కువైట్ విద్యాశాఖ

కువైట్: దేశంలోని విద్యారంగంలో పనిచేస్తున్న ఉద్యోగులకు ఇది చేదువార్తే. దాదాపు 512 మంది ఉద్యోగులను తొలగించేందుకు విద్యాశాఖ ప్రణాళికలు సిద్ధం చేసింది. అడ్మినిస్ట్రేటివ్ అఫైర్స్ అసిస్టెంట్ అండర్ సెక్రటరీ స్వయంగా ఈ విషయాన్ని తెలియజేసినట్టు స్థానిక అరబిక్ దినపత్రిక పేర్కొంది. ఈ మేరకు 85 మంది పేర్లతో కూడిన ఓ జాబితాను ఇప్పటికే సివిల్ సర్వీస్ కమిషన్(సీఎస్‌సీ)కు పంపినట్టు తెలిపింది.


## అమ్మలూ ఈ హెచ్చరిక వినండి!



న్యూయార్క్ : మాతృమూర్తులకు అమెరికాకు చెందిన ఓ అధ్యయన సంస్థ హెచ్చరికలు చేసింది. తమ చిన్నారుల ఫొటోలను ఫేస్‌బుక్‌లో పోస్ట్ చేయడం ద్వారా లేనిపోని సమస్యలు ఉత్పన్నమవుతాయని ఆ అధ్యయనం తెలిపింది. అప్పుడే జన్మించిన తమ పిల్లల ఫొటోలను ప్రతి రోజు ఫేస్ బుక్ లో పెట్టే విద్యావంతులైన తల్లులు, ఆయా సంస్థల్లో పనిచేసే మాతృమూర్తులు అనవసరంగా మానసిక ఒత్తిడికి లోనవుతారని ఆ అధ్యయనం పేర్కొంది. ఎందుకంటే అలా తమ పిల్లల ఫొటోలు పోస్ట్ చేసిన తల్లులు వెంటనే ఎన్ని లైక్‌లు వచ్చాయని, కామెంట్స్ ఎన్ని వచ్చాయని చూస్తారని, పాజిటివ్ గా రాకుంటే అనవరసం ఒత్తిడికి గురవుతారని తెలిపింది. అమెరికాలోని ది ఒహియో స్టేట్ యూనివర్సిటీకి చెందిన ప్రొఫెసర్లు ఈ అధ్యయనం నిర్వహించారు. అది కూడా ఎక్కువగా చదువుకున్న తల్లుల మీదే. వీరి అధ్యయనం ప్రకారం ఎక్కువగా చదువుకున్న మహిళలు తామే గొప్ప తల్లులం అనిపించుకోవాలని, పిల్లలను గొప్పగా పెంచుతున్నాం అని నలుగురి నుంచి మన్నన పొందాలనే ఉద్దేశంతో ఫేస్‌బుక్ లో తమ చిన్నారుల ఫొటోలు పోస్ట్ చేస్తారట. వాటి వెంటే భావోద్వేగంతో నిండిన మాటలు కూడా అందులో పెడతారంట. తిరిగి వాటికి సానుకూల స్పందన రాకుంటే మాత్రం తీవ్రంగా డిప్రెషన్‌కు లోనవుతారని వారు చెబుతున్నారు. ఇది క్రమంగా ఒక జబ్బుగా మారే ప్రమాదం ఉన్న నేపథ్యంలో అసలు ఆ ఫొటోలు పోస్ట్ చేయడం కన్నా మానేయడమే మంచిదని చెబుతున్నారు.



## పాముకంటే డేంజర్...



ఇక్కడ ఫొటోలో బంగారు రంగులో అమాయకంగా కనిపిస్తున్న కప్ప అలాంటిలాంటి కప్ప కాదు. ఎక్కడైనా పాములను చూస్తే కప్పలు భయపడతాయి గానీ, ఈ కప్పను చూస్తే పాములే భయపడాలి. ఎందుకంటే, ఇది కాలనాగుల కన్నా ఖతర్నాక్ మరి. ఒక్కసారి ఇది విడుదల చేసే విషం దెబ్బకు ఏకంగా జమాజెట్టీల్లాంటి పదిమంది మనుషులు పరలోకానికి పోవాల్సిందే! అలాగని ఇదేమంత భారీ జీవి కాదు. పూర్తిగా ఎదిగిన తర్వాత కూడా దీని సైజు దాదాపు ఐదున్నర సెంటీమీటర్ల వరకే ఉంటుంది.

కొలంబియా అడవుల్లో ఎక్కువగా కనిపించే ఈ జాతి కప్పలు ప్రపంచంలోనే అత్యంత విషపూరితమైన జీవులుగా శాస్త్రవేత్తలు గుర్తించారు.

ఈస్ట్ కరోలినా వర్సిటీ శాస్త్రవేత్తలు ఈ జాతి కప్పలపై విస్తృతంగా అధ్యయనం చేసి, ఇవి పాముల కంటే ప్రమాదకరమైన జీవులని తేల్చారు. సమీపంలో శత్రువు ఉన్నట్లయితే ఈ కప్పలు వెంటనే అప్రమత్తమైపోయి, చర్మం ద్వారా విషాన్ని స్రవిస్తాయని, గ్లోవ్స్ లేకుండా వీటిని తాకితే ప్రాణాపాయం తప్పదని చెబుతున్నారు.

## అత్యంత వేగంగా పెరిగే మొక్క ఏదో తెలుసా?

మొక్కల్లో అత్యంత వేగంగా పెరిగే మొక్క ఏదో ఎంతమందికి తెలుసు? వాటర్ హయసింత్ అనే నీటిమొక్క చాలా వేగంగా పెరుగుతుంది. ఇది దక్షిణ అమెరికా ప్రాంతానికి చెంది నదైనా ఇంచుమించు ప్రపం చంలోని అన్ని ప్రాంతాలకు విస్తరించింది. దీనికి గంట ఆకారంలో ఉండే పువ్వులు పూస్తాయి. అందుకే మొదట్లో దీనిని ఇతర ప్రాంతాల వారు కూడా పెంచడానికి ఇష్టపడ్డారని భావిస్తున్నారు. ఈ మొక్కలు చాలా త్వరగా పెరగడంవల్ల వీటి సంఖ్య రెండు వారాల్లోనే రెట్టింపవుతుంది. సరస్సులో వీటి పెరుగుదల పడవ ప్రయాణాలకి, చేపలు పట్టడానికి అడ్డంకిగా మారుతుంది. ఈ మొక్కల వల్ల దోమలకు మంచి నివాసం దొరికి వాటి సంఖ్యతోపాటు వ్యాధులు కూడా పెరుగుతాయి. అందువల్ల వీటిని కలుపు మొక్కలుగా భావించి వీటి నిర్మూలనకి ప్రయత్నిస్తుంటారు. రెండవ ప్రపంచ యుద్ధకాలంలో జపాన్ పైలట్లు ఈ మొక్కలతో నిండి ఉన్న చెరువులను పొలాలుగా భావించేవారట. దానితో యుద్ధ విమానాలను అక్కడ దించడానికి ప్రయత్నించడంతో అవి కూలిపోయేవట. అందుకే వాటిని జపాన్ జబారా అంటారు.




# టీనేజ్ అమ్మాయిల ఆరోగ్య సమస్యలు



ప్రతి అమ్మాయి తన టీనేజ్ లో వీలైనంత వరకూ అందంగా ఆకర్షణీయంగా కనబడాలనే ప్రయత్నం చేస్తుంది. ఆ ప్రయత్నంలో ప్రకృతి సహజంగా ఎదురయ్యే ఇబ్బందులను కూడా తెలుసుకుని, అధికమించడం కూడా తెలుసుకుంటే అమ్మాయిలు నిజంగా విజయం సాధిస్తారు. టీనేజ్ వయసులో అమ్మాయిలకు కొన్నిరకాల ఆరోగ్య సమస్యలు అబ్బాయిలకన్నా వాళ్లకే ఎక్కువగా ఎదురవుతుంటాయి. ఆ వయసులో వచ్చే మార్పులు స్పష్టంగా కనిపించడం వలన మగపిల్లల కన్నా ఆడపిల్లలు ఎక్కువగా ఆలోచనలో పడతారు. వారికి ఏదన్నాలోపం అనిపిస్తే దానిగురించి ఎక్కువగా ఆదుర్దాపడుతుంటారు.

**ఆడపిల్లలు-బహిష్టులు:**

యుక్త వయసులోకి వచ్చిన అమ్మాయిలో రుతుక్రమం మొదలవుతుంది. అప్పటి వరకూ ఆడుతూ పాడుతూ తిరిగిన అమ్మాయిలు తమ శరీరంలో వస్తున్న మార్పులను గ్రహిస్తూ ప్రవర్తనలో కూడా మార్పు చూపుతుంటారు. ఏ రోజు సరిగ్గా వస్తుందో తెలియకపోవడంతో బయటకు వెళ్ళడానికి సంశయిస్తుటారు. బహిష్టు నాప్కిన్స్ సరిగా వాడుకోవడం నేర్చుకునేంత వరకూ ఇతర ఇబ్బందులు పడుతుంటారు. ఈ ఇబ్బం దులు ప్రతి ఆడపిల్ల ఎదుర్కొనేవే. బహిష్టు సమయంలో కడుపు నొప్పి రావడం సర్వసాధా రణం లోపలి కండరాలు బిగుసుకు పోయినట్లుగా అవడం వలన రావలసన రక్తం బయటకి రాకుండా బిగుసుకుపోయినట్లుగా అవడం వలన రావలసిన రక్తం బయటకి రాకుండా ఇలా నొప్పి వస్తుంది. రక్తం రావడం ఆగిపోవడంతో రక్తనాళాలు వాటి వత్తిడిని నాడుల మీద చూపుతాయి. దీనివలన నాడులు కుంచించుకుపోయి, గర్భాశయ కంఠాన్ని బాగా సన్నం చేస్తాయి.. ఈ సన్నని ద్వారం గుండా రక్తం రావడానికి మరికొంత ఒత్తిడిని చూపాల్సి ఉంటుంది. ఇటువంటపుడు కడుపులో నొప్పి అధికంగా వుంటుంది. బహిష్టు అయ్యేముందు కడుపునొప్పి అందరిలోనూ సూచనగా వస్తుంది. రుతక్రమం ఆరంభమవగానే, క్రమంగా దానిమటుకు అదే తగ్గిపోతుంది. కొందరిలో మాత్రమే రుతక్రమ కాలంలో కూడా కడుపు నొప్పి వస్తూనే వుంటుంది. దీనితో పాటు వాంతులు అవడం, తన తిరుగుతున్నట్లుగా కూడా వుంటుంది. శారీరక వ్యాయామం లోపించడం వలన, సంపూర్ణ పోషకాహారం తీసుకోనివారిలో ఈ లక్షణాలు ఎక్కువగా కనబడుతాయి.


బహిష్టు కాలంలో బాధలు పడేవార ముఖ్యంగా జలుబుకు గురికాకుండదు. రోజు కొంత వ్యాయామం చేస్తూ మంచి ఆహారం తీసుకోవాలి. కొంతమంది టీనేజ్ అమ్మాయిలలో రుతక్రమం సక్రమంగా లేకపోవడం, అధిక రక్త స్రావాలు కలుగుతున్నపుడు తప్పని సరిగా డాక్టర్ను కలిసి చికిత్స తీసుకోవాలి. ఈ సమస్యకు ఆరంభంలోనే సరైన కారణం కనుక్కోవడం వలన చికిత్స సులువవుతుంది.

# పాదాలు పగుళ్ళా?

పాదాలు పగిలి ఇబ్బంది పడుతున్నారా.. డిటర్జెంట్లు పాదాలపై దాడి చేస్తున్నాయా.. శరీరంలో విప రీ తమె%న వేడి వల్ల పాదాల పగుళ్ళు వచ్చి సతమతమవుతు న్నారా.. అయితేమీరు బాధపడా ల్సినఅవసరంలేదు. చికి త్సకు ఎక్కడికి పరిగెత్తాల్సిన అవసరం లేదు. మన ఇం ట్లోనే ఈ సమస్యకు చికిత్స లున్నాయి. అట్టే ఆశ్చర్యపో కండి. పాదాల పగుళ్ళతో బాధపడే వారికి మా ఈ తెలు గు టిప్స్ ద్వారా గృహ చికిత్సా విధానాలను ఈ శీర్షిక లో ఇస్తున్నాం. పాదాలు తట్టుకునేంత వేడినీటిలో కాస్త ఉప్పు, నిమ్మకాయ రసం చేర్చి పాదాలను ఆ నీటిలో ఉంచి, బ్రష్‌తో పాదాలను రుద్ది నట్లైతే బ్యాడ్ సెల్స్‌కు చెక్ పెట్టవచ్చు.

గోరింటాకును బాగా రుబ్బుకుని పగుళ్లు ఉన్న చోట రాసుకుని ఎండిన తర్వాత కడిగితే పగుళ్లకు చెక్ పెట్టవచ్చు. బొప్పాయి గుజ్జును పగుళ్లపై రాస్తే మంచి ఫలితం ఉంటుంది. వేపాకు, పసుపులో కాసింత సున్నం కలిపి పేస్ట్‌లా రుబ్బుకుని, ఆముదంలో చేర్చి పగుళ్లకు రాసినట్లైతే ఉపశమనం లభిస్తుంది.

అలాగే ఆముదం, కొబ్బరి నూనె సమపాళ్ళలో తీసుకుని అం దులో



పసుపుపొడి చేర్చి రోజూ పాదాలకు రాస్తే పగుళ్లను దూరం చేసుకోవచ్చు.

రాత్రి నిద్రకు ఉపక్రమించే సమయంలో పాదాలను శుభ్రం చేసుకుని కొబ్బరి నూనె రాస్తే పగుళ్లుఏర్పడవు.ఇలాంటిచిట్కాలను పాటిస్తే మీ పాదాలకు చీకూ చింతా అవసరం ఉండదు.

# ఎడమవైపు తిరిగి పడుకోవడం వల్ల ఆరోగ్యానికి కలిగే ప్రయోజనాలు

**మనం** నిద్రించే తీరు మన జీవితంలో ఆనందాన్ని నిర్దేశిస్తుందంటున్నారు తాజా పరిశోధకులు. కుడి వైపు కన్నా ఎడమవైపు ఒత్తిగిలి నిద్రించే వారికి మానసిక ప్రశాంతత ఎక్కువగా ఉంటుందని, వారి జీవితం ఆనందమయంగా ఉంటుందని ఆ సర్వేలో తేలింది. ఎడమవైపు తిరిగి పడుకునే వారు రాత్రుళ్లు సాధారణంగా నిద్రలేవరట. వారికి చక్కని గాఢనిద్ర పడుతుందని ఆ సర్వే నివేదిక చెబుతోంది. కుడి వైపు తిరిగి పడుకునే వారి వదనం కళావిహీనంగా ఉంటుంది. అదే ఎడమవైపు పడుకునే వారి ముఖం ప్రకాశవంతంగా ఉంటుందట.

కుడివైపు పడుకునే వారు ఉదయం నిద్రలేవడంతోనే చికాకుగా ఉంటారట. అలాగే ఆఫీసులో కూడా వారు అశాంతిగా ఉండి ఉద్యోగంపై దృష్టిని నిమగ్నం చేయలేరట. అయితే ఎడమవైపు పడుకునే వారు ఆఫీసులో సంతోషంగా పనిచేస్తారు కాని కుడివైపు వారే బాగా గడిస్తారని ఈ సర్వే తేల్చింది. అలాగే కుడివైపు పడుకునేవారికి ఉద్యోగ జీవితం నచ్చదట.

కాని ఎడమవైపు నిద్రించే వారు తాము చేస్తున్న ఉద్యోగాన్ని ప్రేమిస్తారట. ఎడమ పక్క తిరికి పడుకునే వారు ఎంతటి గడ్డు పరిస్థితిలో అయినా నిబ్బరంగా ఉంటారట.

అదే కుడివైపు పడుకునే వారు ఏ చిన్న కష్టం వచ్చినా కలవరపాటుకు గురై మానసికంగా కుంగిపోతారట. ఎడమవైపు పడుకునే వారు ఎప్పు డు ఉల్లాసంగా ఉండటమే కాక ఆశావాద దృక్పథంతో జివిస్తారట.

రాత్రుల్లో ఖచ్చితంగా 8 గంటలు నిద్రపోవడానికి గల కారణాలు ఎడమ వైపు తిరిగి పడుకొనే వారు అనేక వ్యాధులను నివారించుకొనే శక్తి కలిగి ఉంటారు. ముఖ్యంగా, గుండె సంబంధిత సమస్యలు, అలసట, బౌల్ మూమెంట్, మరిన్ని ఇతర సమస్యలను కలిగి ఉంటారు. కాబట్టి, మీ శరీరానికి విశ్రాంతి, మనస్సుతి కలిగి ఉండుటకు ఎడమవైపు తిరిగి పడుకోవడం చాలా ముఖ్యం. ఈ ఆర్టికల్ చదివిన



తర్వాత ఎడమైపు తిరిగి నిద్రించడం ఎంత అవసరం, ముఖ్యమో మీరు గుర్తిస్తారు. ఎడమవైపు కాకుండా మరే ఇతర భంగిమలో పడుకొన్నా అనేక ఆరోగ్య సమస్యలను ఎదుర్కోవల్సి వస్తుంది.

నిద్ర గురించి మీకు తెలియని 12 వాస్తవాలు కుడివైపు తిరిగి పడుకోవడం వల్ల శరీరంలో టాక్సిన్స్ భయటకు నెట్టయేబడదు. దాంతో గుండె పనితీరు మీద మరింత ఒత్తిడి పెగుతుంది. మరియు జీర్ణ సమస్యలు మరింత ఎక్కువ అవుతాయి. వెల్లకిలా పడుకోవడం వల్ల శ్వాస సంబంధిత సమస్యలు ఎదురవుతాయి.

ఇది ఆస్తామా మరియు నిద్రలేమి వారికి చాలా ప్రమాధకరమైనది. అధిక నిద్ర వల్ల కలిగే సైడ్ ఎఫెక్ట్స్.! నివారణ ఎలా? కాబట్టి, ఎడమవైపు తిరిగి నిద్రించడం చాలా ముఖ్యం. అలాగే మన శరీరానికి కూడా ట్రైన్ ఇవ్వాలి. మరి ఎడమవైపు తిరిగి పడుకోవడం వల్ల ఆరోగ్యానికి కలిగే ప్రయోజనాలేంటో ఒకసారి క్రింది స్లైడ్ ద్వారా తెలుసుకుందాం...

**తీవ్ర ఆరోగ్య ప్రమాదాలను నివారించుకోవచ్చు:** ఎడమ వైపు తిరిగి పడుకోవడం వల్ల శరీరంలో టాక్సిన్స్ ను తొలగించడానికి సులభం అవుతుంది. దాంతో అన్ని రకాల ప్రమాధకర జబ్బును నివారించుకోవచ్చు. ఎడమవైపు తిరిగిపడుకోవడం వల్ల శోషరసాలు ఎక్కువగా విడుదలయ్యే శరీరంలో టాక్సిన్స్ ను తొలగించడానికి సహాయపడుతాయి.

**లివర్ మరియు కిడ్నీల పనితీరు మెరుగ్గా ఉంటుంది:** మన నిద్రించే సమయంలో కూడా కాలేయం మరియు కిడ్నీలు మరింత మెరుగ్గా పనిచేయడానికి, శరీరంలో వేస్ట్ ప్రొడక్ట్స్ ను మరియు టాక్సిన్స్ ను తొలగించడానికి ఈ నిద్రాభంగిమ సహాయపడుతుంది.

శరీరంలోని అవయా వాల నుండి వేస్ట్ ను ఎడమవైపు చాలా ఎఫెక్టివ్ గా గ్రహిస్తుంది. దాంతో శరీరం శుభ్ర పడుతుంది.

**జీర్ణక్రియ మెరుగుపడుతుంది:** ఎడమవైపు తిరిగి పడుకోవడం వల్ల పొట్ట మరియు ప్రాక్రియాటిక్స్ నేచురల్ గా హ్యాంగ్ అవుతాయి. ఇది తిన్న ఆహారం మరింత ఎఫెక్టివ్ గా జీర్ణం అవ్వడానికి సహాయపడుతుంది.

**సున్నితమైన బౌల్ మూమెంట్:** ఎడమవైపు నిద్రలో ఉన్నప్పుడు, చిన్న ప్రేగుల నుండి పెద్దప్రేవుల్లోకి గ్రావిటి ద్వారా నెట్టడానికి సహాయపడుతుంది. ఇది పొట్టలోని వ్యర్థాలను ఉదయం చాలా మృదువుగా తొలగింపుకు సహా యపడుతుంది.

**హార్ట్ ఫంక్షన్ మెరుగుపరుస్తుంది:** ఎడమ వైపు నిద్రించడం వల్ల గురుత్వాకర్షణ సహాయంతో శరీరభాగాల న్నింటికి రక్తసరఫరా జరిగి, గుండె మీద పనిభారం తగ్గిస్తుంది.

**ఉదయం అలసటను తగ్గిస్తుంది:** ఎడమవైపు తిరిగి పడుకోవడం వల్ల లివర్ మరియు గాల్ బ్లాడర్ ఫ్రీగా హ్యాంగ్ అయ్యి పిత్యరసాలు వేస్ట్ కాకుండా, స్వేచ్ఛగా ఉత్పత్తి అయ్యేందుకు సహాయపడు తాయి. తీసుకొన్న ఆహారం చాలా సున్నితంగా జీర్ణం అవ్వడానికి సహాయపడుతుంది.

**ఫ్యాట్స్ కరింగించి, ఫ్యాటీ లివర్ ను నివారిస్తుంది:** కాలేయం మరియు పిత్తాశయం నుండి స్రవించి పిత్త రసాలు తరళీకరణ ప్రక్రియ ద్వారా కొవ్వులు జీర్ణం అవుతాయిని మనందరికీ తెలిసిన విషయమే. అయితే ఎడమవైపు నిద్ర మరింత పైత్య స్రావంకు సహాయపడు తుంది కొవ్వులు జీర్ణమవ్వడానికి సహాయపడుతుంది. దాంతో అదనపు కొవ్వులు కాలేయంలో పేరుకోకుండా నిరోధిస్తుంది.

# గొంతు నొప్పి, గర గరలకు మంచి చిట్కాలు

సాధారణంగా మనం తినే పదార్థాల్లో ఏమాత్రం తేడా ఉన్న అది వెంటనే గొంతుపై నాలుకపై ప్రభావం చూపిస్తుంది. గొంతులో గర గర లాడటం.. నొప్పివేయడం లాంటి జరుగుతుంది. ఎక్కువ చల్లదనం ఉన్న పదార్థాలు, ద్రవపదార్థాలు తిన్నా, తాగినా ఇలాంటి ఇబ్బంది వస్తుంది. లేదా ఎక్కువ కారం ఉన్న, మసాలా పదార్థాలు ఉన్నవి తీసుకున్నా గొంతుపై ప్రభావం చూపిస్తుంది.

ప్రతి ఇంట్లో పసుపు తప్పకుండా ఉంటుంది. దీనిలో యాంటీ బాక్టీరియల్ గుణాలు ఎక్కువ. గొంతులో మంట విపరీతంగా ఉంటే.. పాలల్లో చిటికెడు పసుపు వేసుకొని తాగాలి.

దాల్చిన చెక్క నూనెలో తేనె కలిపి తాగితే తక్షణ ఉపశమనం కలుగుతుంది. వీలైతే వేడినీటిలో తేనె కలిపి పుక్కిలించినా మంచిదే.

వెల్లుల్లిలో ఉండే యాంటీ బాక్టీరియల్, యాంటీ సెప్టిక్ గుణాలు అధికం.

# ప్రజల నుంచి వచ్చే అర్జీలను కాలపరిమితిలోగా పరిష్కరించాలి

## -జాయింట్ కలెక్టర్ కె ఎస్ విశ్వనాథన్



విశాఖపట్నం, (విజయభాను న్యూస్) : జగనన్నకు చెబుదాం (స్పందన ) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి స్వీకరించిన అర్జీలను నిర్ణీత కాలపరిమితిలోగా పరిష్కరించాలని జాయింట్ కలక్టర్ కె.యస్ విశ్వనాథన్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం కలక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో జగనన్నకు చెబుదాం దరఖాస్తుల పరిష్కారం పై అధికారులతో జాయింట్ కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగులో ఉన్న పిటీషన్లు వెంటనే పరిష్కరించాలన్నారు. పిటీషనర్లకు సమాధానం ఇచ్చే ముందు ఉన్నతాధికారులు క్షుణ్ణంగా పరిశీలించి మళ్లీ తిరిగి రాకుండా జాగ్రత్త వహించాలన్నారు. అదే విధంగా అర్జీదారుని సమస్య పరిష్కరించిన అనంతరం సంబంధిత సచివాలయ సిబ్బంది వారి ఇంటికి వెళ్లి సదరు ఫొటోను వెబ్ సైట్ నందు అప్లోడ్ చేయాలన్నారు. అనంతరం ప్రజల దగ్గర నుండి విజ్ఞప్తులు స్వీకరించారు. సోమవారం జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో 138 విజ్ఞప్తులు అందాయి. ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ ఎస్ శ్రీనివాసమూర్తి,ఆర్డిఓ హుస్సేన్ సాహెబ్ , జీవీఎంసీ ఎడిషనల్ కమిషనర్ వర్మ, పోలీస్ అధికారులు , మున్సిపల్ అధికారులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు .



# 100వ రోజుకు 'యువగళం'..

## పాదయాత్రలో నారా, నందమూరి కుటుంబసభ్యులు



**శ్రీశైలం,** (విజయభాను న్యూస్) : తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ చేపట్టిన 'యువగళం' పాదయాత్ర నేటితో 100 రోజులు పూర్తిచేసుకుంది. శ్రీశైలం నియోజకవర్గంలోని బోయరేవుల క్యాంప్ సైట్ నుంచి 100వ రోజు పాద ాయాత్రను యువనేత ప్రారంభించారు. ఈ పాదయాత్రలో నారా, నందమూరి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. లోకేశ్‌తో కలిసి ఆయన తల్లి నారా భువనేశ్వరి, ఇతర కుటుంబసభ్యులు ముందుకు నడిచారు. మార్గంమధ్యలో తల్లి షూ లేస్‌ను లోకేశ్ కట్టారు.

పాదయాత్ర వంద రోజులు పూర్త యిన సందర్భంగా మోతు కూరులో పైలాన్‌ను లోకేశ్ ఆవిష్కరించారు. బాణసంచా మోత, డప్పు చప్పుళ్లతో 'యువ గళం' పాదయా త్ర జాతరను తలపిస్తోంది. కుటుంబసభ్యులు లోకేశ్వరి, హైమావతి, ఇందిర, నందమూరి జయశ్రీ, నందమూరి మణి, సీహెచ్ శ్రీమాన్, సీహెచ్ చాముం డేశ్వరి, గారపాటి శ్రీనివాస్, కంఠమనేని దీక్షిత, కంఠమనేని బాబీ, ఎనిగళ్ల రాహుల్ తదితరులు లోకేశ్‌తో కలిసి ముందుకు సాగారు. పాదయాత్ర 100 రోజులకు చేరుకున్న సందర్భంగా పెద్ద ఎత్తున తెదేపా కార్యకర్తలు తరలివచ్చారు.

దీంతో బోయరేవుల క్యాంప్‌సైట్, మోతుకూరు పరిసరాల్లో 3.కి.మీ మేర ట్రాఫిక్ స్తంభించిపోయింది.

మరోవైపు తెలంగాణ తెదేపా తరఫున ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్, సీనియర్ నేత రావుల చంద్రశేఖర్‌రెడ్డి, తెలుగు మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు షకీలా రెడ్డి, తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షుడు పొగాకు జయరామ్ తదితరులు లోకేశ్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# తాళ్లరేవు బైపాస్ లో ఘోర రోడ్డు ప్రమాదం

## ఆటోను ఢీకొట్టిన ప్రైవేటు బస్సు
## ఏడుగురు మహిళలు దుర్మరణం మృతులంతా యానం నివాసులే







యానం : కేంద్ర పాలిత ప్రాంతం యానం నియోజకవర్గానికి చెందిన పొట్టకూటి కోసం యానం పక్కనే ఉన్న తాళ్లరేవు బైపాస్ వద్ద రొయ్యల ఒలుపు జీవనోపాధి కోసం పలు కంపెనీలలో పని చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఆదివారం ఉదయం మహిళలంతా కలిసి డ్యూటీ కి వెళ్లి మధ్యాహ్నం డ్యూటీ ముగించుకుని తిరిగి వస్తుండగా మృత్యు కౌగిలిలో బలి కావడం. ఆయా కుటుంబాల విషాదం మిగిల్చింది. సరిగ్గా సుబ్బారాయుడు దిమ్మ సెంటర్ కు వచ్చేసరికి ఆటోలో తిరుగు ముఖం పట్టి వస్తుండగా ఓ ప్రైవేటు బస్సు రూపంలో మహిళలు అందరినీ మృత్యు కబళించింది.

సుమారు 14 మంది ఆటోలో ప్రయాణించగా ఏడుగురు ప్రమాదంలో చనిపోగా,మృతులుకల్లి పద్మ, కొత్త బస్టాండ్, యానాంగూడపనేటి సత్యవేణి, ఫ్రాన్స్ పేట కర్రిసేశెట్టి వెంకట లక్ష్మి, మెట్టకూరు,కర్రికర్రి పార్వతి, మెట్టకూరు, యానాం బొక్క అనంత లక్ష్మి , ఫ్రాన్స్ తిప్ప, యానాం నిమ్మకాయల వెంకట లక్ష్మి, కురసమ్ పేట,యానాం చింతపల్లి జ్యోతి, వెంకట్ నగర్, యానాం మిగిలిన వారు తీవ్ర గాయాలు కావడంతో మెరుగైన వైద్యం కోసం కాకినాడ జిజిహెచ్ కి తరలించారు. విషయం తెలుసుకున్న ముమ్మిడివరం ఎమ్మెల్యే పొన్నాడ, కాకినాడ ఎమ్మెల్యే కన్నబాబు, ఎమ్మెల్యే గొల్లపల్లి సంఘటన స్థలాన్ని పరిశీలించారు.

# గీతం లో కాటన్ 220వ జయంతి



సాగర్‌నగర్ **(విజయభాను న్యూస్) :** ప్రముఖ ఇంజనీరింగ్ నిపుణుడు, గోదావరి ఆనకట్ట రూపశిల్పి సర్ ఆర్థర్ కాటన్ 220వ జయంతి సందర్భంగా గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ సివిల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో సోమవారం సర్ ఆర్థర్ కాటన్ భవన ంలో జయంతి సభను నిర్వహించారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డీన్ ప్రొఫెసర్ సిహెచ్. విజయశేఖర్, సివిల్ ఇంజనీరింగ్ విభాగం అధిపతి డాక్టర్ ముకుంద్ సీనియర్ ప్రొఫెసర్‌లు బాలాజీ, నరేంద్ర, ఎమ్.రమేష్, తదితరులు పాల్గొని కాటన్ విగ్రహం వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల బాగు కోసం తపన పడి ఆంధ్ర రాష్ట్రాన్ని పచ్చగా ఉంచడానికి కాటన్ నిర్మించిన ఆనకట్టలు దోహదపడ్డాయని అన్నారు. ఇంజనీరింగ్ విద్యను అభ్యసించే యువత కాటన్ వంటి నిస్వార్థ నిపుణులను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వివిధ కళాశాల అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖలో "ట్రిపుల్ ఆర్' రీసైకిల్, రెడ్యూస్, రీయూజ్ సెంటర్‌ను ప్రారంభించిన మేయర్

## ఈ సెంటర్ ఎంతో ఉపయోగం అన్న ఎమ్మెల్యే వాసుపల్లి



విశాఖపట్నం **(విజయభాను న్యూస్) :** విశాఖలో రీసైకిల్, రెడ్యూస్, రీయూజ్(ట్రిపుల్ ఆర్) సెంటర్‌ను నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, శాసనసభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్, డిప్యూటీ మేయర్ కట్టమూరి సతీష్‌తో కలిసి ప్రారంభించారు. టౌన్ కొత్త రోడ్డులో ఉన్న సీవేజ్ ఫారంలో ప్రారంభించిన ఈ ట్రిపుల్ ఆర్ సెంటర్ అందరికీ ఉపయోగపడుతుందని మేయర్ సోమవారం తెలిపారు. తక్కువ వినియోగం, పునర్వినియోగం, శుద్ధి చేసిన తరువాత వినియోగం(ట్రిపుల్ ఆర్) అంటూ స్థానికులకు ఆ సెంటర్ ఉపయోగాన్ని విడమర్చి చెప్పారు. అభివృద్ధి, పర్యావరణ నియంత్రణ కోసం ఎంతో ఈ సెంటర్ ఉపయోగపడుతుందని, వ్యర్థాల నిర్వాహణకు, స్థిరమైన అభివృద్ధికి బాటలు వేస్తాయని మేయర్ పేర్కొన్నారు. సాంప్రదాయ వ్యర్థాల తొలగింపునకు ఈ సెంటర్ ప్రత్యామ్నాయం కావాలన్నారు. ముడి పదార్థాల వినియోగాన్ని తగ్గిస్తుందని, వ్యర్థాల ఉత్పత్తిని, ఆర్థిక వ్యవస్థకు దారి మళ్లించడం ద్వారా పర్యావరణ స్థిరత్వాన్ని ప్రోత్సహిస్తుందని మేయర్ అభిప్రాయపడ్డారు. ఎమ్మెల్యే వాసుపల్లి మాట్లాడుతూ పదార్థాల్లో అనేక రకాల గాజు, కాగితం, మెటల్, ప్లాస్టిక్, టైర్లు, దుస్తులు, బ్యాటరీలు, ఎలక్ట్రానిక్ వ్యర్థాల్ని ఈ ట్రిపుల్ ఆర్ సెంటర్ ద్వారా సేకరించి తద్వారా రీసైకిల్ చేయవచ్చన్నారు. అంతేకాకుండా పర్యావరణ నిర్వహణ, నియంత్రణ కోసం కూడా ఈ సెంటర్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కట్టమూరి సతీష్ మాట్లాడుతూ ఈ సెంటర్‌ను పర్యావరణ నిర్వహణ, నియంత్రణ కోసం ఉపయోగించుకోవాలని, అందుకు అందరూ భాగస్వాములు కావాలన్నారు. అనంతరం మిషనరీ యంత్రం పనితీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మహ్మద్ సాధిక్, విల్లూరి భాస్కరరావు, జివిఎంసి అదనపు కమిషనర్ డాక్టర్ వి. సన్యాసిరావు, జోనల్ కమిషనర్ శివప్రసాద్, ఏఎంఓహెచ్ డాక్టర్ ఎన్ కిషోర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్, జివిఎంసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రపంచ రికార్డు... అయినా పతకానికి దూరం




ప్రపంచ షూటింగ్ చాంపియన్‌షిప్‌లో భారత షూటర్ రిథమ్ సాంగ్వాన్ కొత్త ప్రపంచ రికార్డును సృష్టించింది. అజర్‌బైజాన్‌లోని బాకులో జరుగుతున్న ఈ పోటీల్లో మహిళల 25 మీటర్ల పిస్టల్ ఈవెంట్‌లో రిథమ్ 595 పాయింట్లు స్కోరు సాధించి రికార్డును నమోదు చేసింది. అయితే ఈ పోటీల క్వాలిఫయింగ్ ఈవెంట్‌లో ఆమె ఈ కొత్త ఘనతను ప్రదర్శించింది. రికార్డు స్కోరుతో ఫైనల్ చేరిన రిథమ్ అసలు సమరంలో మాత్రం విఫలమైంది. సత్తా చాటలేకపోయిన ఆమె చివరగా ఎనిమిదో స్థానంతో సరిపెట్టుకుంది. ఇదే ఈవెంట్ క్వాలిఫయింగ్ ఇతర భారత షూటర్లు ఇషాసింగ్, మను భాకర్ వరుసగా 13వ, 27వ స్థానాల్లో నిలిచి ఆరంభంలోనే నిష్క్రమించారు. పురుషుల 50 మీటర్ల 3 పొజిషన్ రైఫిల్ ఈవెంట్‌లో కూడా భారత షూటర్లెవరూ ఫైనల్స్‌కు అర్హత సాధించలేకపోయారు.

VIJAYABHANU - Visakhapatnam

Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com